తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

Published From: Medchal-Malkajgiri | సంపుటి: 5 సంచిక: 95 పేజీలు : 08 | ఆదివారం 29-3- 2026 వెల: 3 రూ/.

## హార్మూజ్ జలసంధి దాటిన రెండు భారత ఎల్పీజీ నౌకలు




**న్యూఢిల్లీ** భారతీయ జెండాలు కలిగిన రెండు ఎల్పీజీ కంటైనర్లు బీడబ్ల్యూ ఈఎల్‌ఎం, బీడబ్ల్యూ టీవైఆర్‌లు హార్మూజ్ జలసంధిని దాటాయి. శుక్రవారం నాడు దుబాయ్ రస్‌అల్‌ఖైమాకు ఉత్తరాన లంగర్ వేసిన ఐదు నౌకలలో ఇవి కూడా ఉన్నాయి. ఈఎల్‌ఎం నౌక హెచ్‌పీసీఎల్‌ది కాగా, టీవైఆర్ నౌక బీపీసీఎల్‌కు చెందినది. భారత్ సహా మిత్రులైన ఐదు దేశాల నౌకల కోసం హార్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఎల్పీజీని తీసుకువస్తున్న రెండు నౌకలు సురక్షితంగా హార్మూజ్‌ను దాటినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు నౌకల్లో 90,000 మెట్రిక్ టన్నులకు పైగా ఎల్పీజీ గ్యాస్ వస్తోంది. ఈ రెండు నౌకలు హార్మూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరికొన్ని భారతీయ ట్యాంకర్లు యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ సమీపంలోని జలాల్లో ఇరాన్ అనుమతి కోసం వేచి చూస్తున్నాయి. కాగా, 47,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్‌తో కూడిన జగ్ వసంత్ ట్యాంకర్ నౌక గుజరాత్‌లోని వదినార్ పోర్టుకు చేరుకుంది.

### ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పైకి

## హూతీల క్షిపణి దాడి




**టెహ్రాన్** పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నెల రోజుల తర్వాత, ఇరాన్‌కు మద్దతుగా ఉండే యెమెన్ హూతీ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌పై మొదటిసారి దాడి చేశారు. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ప్రస్తుతం ఓ వైపు దాడులు, మరోవైపు కాల్పుల విరమణకు

2లో..

## ఉగ్రభూమిగా పాకిస్థాన్

### - గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్‌లో అగ్రస్థానం



**న్యూఢిల్లీ** ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం తగ్గుముఖం పడుతున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం దానికి పూర్తి భిన్నమైన దిశలో పయనిస్తోంది. గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ (జీటీఐ) 2026 ప్రకారం, ఉగ్రవాదం వల్ల అత్యంత ఎక్కువగా ప్రభావితమైన దేశంగా పాకిస్థాన్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ నివేదికలోని గణాంకాలు పాకిస్థాన్ ఎదుర్కొంటున్న తీవ్రమైన అంతర్గత సవాళ్లను, దశాబ్దాలుగా అనుసరిస్తున్న

2లో..

### మూసీని అడ్డుకుంటే

## శితాండవమే




**- ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ధి చెబుతారు - మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం**
**- దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం**
**- మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సిఎం రేవంత్**

**రంగారెడ్డి:** రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా



ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి

2లో..

## బెంగాల్ లో గెలిచాక ఢిల్లీని స్వాధీనం చేసుకుంటాం

### - బీజేపీకి మమతా బెనర్జి హెచ్చరిక



**కోల్కతా** పశ్చిమ బెంగాల్‌కు హాని తలపెట్టే ప్రయత్నాలు బీజేపీ కొనసాగిస్తే, ఆ పార్టీ కేంద్రంలో అధికారం కోల్పోవడం ఖాయమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ హెచ్చరించారు. రాణిగంజ్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడుతూ, బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి గెలవడమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో విజయం సాధించిన అనంతరం ఢిల్లీని కూడా స్వాధీనం చేసుకోవడానికి వివిధ రాజకీయ పార్టీలను ఏకం చేస్తామని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే వారు బుల్డోజర్లను ఉపయోగించి అందరినీ

2లో..

### అందుబాటులోకి మరో

## అంతర్జాతీయ విమానాశ్రయం

**- నెయిడా జేవర్‌లో దేశంలోనే అతిపెద్ద విమనాశ్రాయం**
**- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ**
**- నోయిడా మూఢనమ్మకాన్ని చెరిపేసామని వ్యాఖ్య**
**- పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు**




**న్యూఢిల్లీ :** మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈసందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ

2లో..




### చిన్నారులకు పౌష్టికాహారం

## తొలిముద్ద

**- పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**
**- అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తామని హామీ**
**- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందచేత**

**హైదరాబాద్:** దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ ఉప్మా, కిచిడీ మిక్స్ ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయడం వెనుక సహేతుక కారణం ఉందన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని సీఎం అన్నారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రతఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోంది. అందుకే తాజాగా బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారభించాము. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. అంగన్వాడీ భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తామని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుంది

### - కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై బండి సంజయ్ స్పందన



**హైదరాబాద్** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవిత పార్టీపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుందని,

2లో..

## మూసీ ఒడ్డున భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్ల నిర్మాణం ఎందుకు?

### - అవినీతి గురించి ప్రశ్నిస్తే సీఎం బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం



**హైదరాబాద్** మూసీ ఒడ్డున ఉన్న ఇళ్లు చట్టవిరుద్ధమని చెప్పే ప్రభుత్వం, అదే ప్రాంతంలో భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్లు నిర్మించాలనుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మూసీ ప్రాజెక్టు పేరుతో లక్షలాది ఇళ్లను కూల్చివేయడానికి, దాదాపు 3 వేల ఎకరాల భూమిని సేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన

2లో..

### 2034లో హైదరాబాద్‌లో ఒలింపిక్స్

## లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు

**- స్పోర్ట్స్ మీట్‌లో రేవంత్ రెడ్డి**
**- 14 ఏళ్ల తరువాత తొలిసారి లెజిస్లేచర్స్ స్పోర్ట్స్**
**- అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియాల అభివృద్ధి**
**- క్రీడా పాలసీని తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**




**హైదరాబాద్** 'నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ నిరంతరం సమస్యలంపరిష్కారం కోసం విరామం లేకుండా పనిచేసే వారికి ఇది అద్భుతమైన అవకాశం. ఇక్కడ అద్భుతంగా ఆడకపోవచ్చు, కానీ అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడానికి ఎల్బీ స్టేడియం వేదిక అవుతుంది.

2లో..

# ముగిసిన బహిరంగ వేలం.




హొళగుంద :మండల కేంద్రంలో స్థానిక మేజర్ గ్రామ కార్యాలయంలో మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన ఆదాయ వనరులైన హోటల్ సైట్లు 1,2,3,4,5 మరియు వారపు సంత మార్కెట్,బస్టాండ్,సృజల ప్రవంతిలకు శనివారం సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి ఆధ్వర్యంలో పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ బహిరంగ వేలం నిర్వహించారు.ఇందులో హోటల్ సైట్ - 1ని దిడ్డి చిన్న మల్లయ్య 3 లక్షల 75 వేలు దక్కించున్నారు.హోటల్ సైట్ - 2ను నూర్జహాన్ 3 లక్షల 57 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 3ను దిడ్డి నాగప్ప 3 లక్షల 35 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 4ను వీరన్న గౌడ 3 లక్షల 68 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 5 చాకలి పార్వతి 2 లక్షల 81 వేలకు దక్కించుకున్నారు.సృజల ప్రవంతి (వాటర్ ప్లాంట్) వీరన్న గౌడ 62 వేలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ వారపు సంత మార్కెట్,బస్టాండ్ లను వాయిదా వేసినట్లు తెలిపారు.అలాగే పాటదారులు పాడిన మొత్తాన్ని వారం రోజుల్లో చెల్లించాలని చెప్పారు.

## ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయం లో
# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం
### పాల్గొన్న అధికారులు..




ఆళ్లగడ్డ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్ కు కంపోస్టు తయారీ బిన్స్ ను పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కిషోర్ తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. మూడవ శనివారం రంజాన్ పండుగ సందర్భంగా సెలవు దినం రావడంతో ప్రస్తుత శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జీరో వేస్టేజ్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయాన్ని సిబ్బంది శ్రమదానం చేసి శుభ్రపరచడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించడం జరిగిందని ఇందులో భాగంగా తమ కార్యాలయం ఆవరణలో కూడా నీటి నిలువ ఉండేలాగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇకపై ఇల్లు అపార్ట్మెంట్స్ నిర్మించే ప్రజలకు కూడా ఇంకుడు గుంతలు నిర్మిస్తేనే ప్లాన్ అప్రూవల్ చేసేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ కిషోర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి పాల్గొన్నారు

# ఘనంగా ముత్యాల తలంబ్రాల ఊరేగింపు


**తిరుపతి,** తిరుపతి శ్రీ కోదండరామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం ముత్యాల తలంబ్రాల ఊరేగింపు ఘనంగా జరిగింది. ముందుగా టిటిడి పరిపాలనా భవనంలోని ఖజానా విభాగంలో టిటిడి అధికారులు ముత్యాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముత్యాలను ఊరేగింపుగా తీసుకొచ్చి శ్రీ కోదండరామాలయ ప్రధాన అర్చకులు శ్రీ ఆనందకుమార్ దీక్షితులకు అందించారు. అక్కడినుండి అంబారీపై ముత్యాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపు తీర్థకట్ట వీధి, గాంధీ రోడ్డు, శ్రీగోవిందరాజస్వామివారి ఆలయ దక్షిణ మాడ వీధి, బజారు వీధి గుండా ఆలయానికి చేరుకుంది.

## విభజన చట్టంలో పెట్టిన సెక్షన్
# 94(3) సంగతేంటి చంద్రబాబు గారూ

**విజయవాడ** అమరావతి చట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమే. సెక్షన్ 5 సవరణకు కేంద్రాన్ని కోరడం న్యాయబద్ధమే. మళ్లీ ఏ జగన్ లాంటోళ్లు వస్తే.. అని ముందుచూపు ఉండడం మీ విజన్ కి నిదర్శనం అనుకుందాం. మరి రాజధాని కోసం విభజన చట్టంలో పెట్టిన సెక్షన్ 94(3) సంగతేంటి చంద్రబాబు గారూ అని ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. సెక్షన్ 5 ( సబ్ సెక్షన్ 2) లో ఎట్ అమరావతి పదాన్ని పెట్టించేందుకు ఉన్న శ్రద్ధ. - సెక్షన్ 94(3) కింద అమరావతి ఫండ్స్ అడిగేందుకు లేదా ? గెజిట్ తోనే అమరావతి గెయిన్ అవుతుందా ? ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ భాద్యత కేంద్రానిదే అని తెలియదా ? ఎంతైతే అంత కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే అనే క్లాజ్ సెక్షన్ 94(3ట) చదవలేదా ? కేంద్రం చేస్తున్న మోసంపై వద్దా అసెంబ్లీ తీర్మానం ? నిధులు హక్కుగా ఇవ్వాల్సిందేనని చేయొద్దా తీర్మానం ? విభజన చట్టానికి కేంద్రం తూట్లు పొడుస్తుంటే అసెంబ్లీ వేదికగా తీర్మానం వద్దా? మోడీ గారిచ్చిన చెంబుడు నీళ్లు,తట్టెడు మట్టితో సరిపెట్టుకుందామా అని నిలదీసారు.ద

ఇదే బీజేపీ రాజధానికి ఇచ్చిన గొప్ప ప్రసాదంగా భావిద్దామా ? అసలొద్దు.. అప్పులిప్పిస్తే చాలని రాజీపడదామా? - పదో పరకో ముష్టిగా పడేస్తుంటే ఇప్పటికింతే సంతోషం అనుకుందామా? అమరావతికి నిర్మాణానికి పట్టే రూ.1 లక్ష కోట్లు ప్రజల నెత్తిమీద వేద్దామా? ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన సంధిస్తున్న ప్రశ్నలపై కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ వేదికగా సమాధానం చెప్పాలని అన్నారు.

# యువకుడి ఆత్మహత్య



**రంగారెడ్డి** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొపెసర్ జయశంకర్ రాష్ట్ర అగ్రికల్చర్ యునివర్సిటీ లో గుర్తు తెలియని యువకుడు చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గర్తించారు మృతదేహం పూర్తిగా పెళ్లి పోయిన స్థితిలో ఉంది ఈ ఘటన జరిగి ఐదారు రోజులై ఉంటుందన్నరు. ఇతను ఎవ్వరు, ఏక్కడ ఉంటారు ఎందుకు ఇక్కడ ఆత్మ హత్య చేసుకున్నడు అని మృతికి కారణాలను గుర్తించే పనిలో పోలీసులు వున్నారు. ఈ ఘటనపై రాజేంద్ర నగర్ పోలీసులు కేసు నమోదు చేసి ఆత్మహత్యా లేదా అనుమానాస్పద మృతా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయంసింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా-ఢిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ రైల్వేను నోయిడా నుంచి కాకుండా ఢిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం అన్నారు. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. ఆయన 2017లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలుమార్లు ఆ నగరంలో పర్యటించారు. ఆ తర్వాత 2022లో రెండోసారి సీఎంగా గెలిచారు. 2027లో మరో దఫా ఎన్నికలకు వెళ్లనున్నారు. ఇకపోతే పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని మోదీ అన్నారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందన్నారు. ఈ సంఘర్షణ కారణంగా.. ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. దీనినుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు, రైతులపై యుద్ధ భారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సంక్షోభ సమయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఇక, ఇలాంటి సమయంలో ప్రజలు ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని మోదీ పిలుపునిచ్చారు.

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోన్న ఇంధన సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ.. ఈ విషయంపై ప్రజలను భయాందోళనకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయొద్దని రాజకీయ పార్టీలను కోరారు. తమ ప్రభుత్వ విధానాలు.. దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయన్నారు. నోయిడాలోని జేవర్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో రూ.11,200 కోట్లతో ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. అధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సాయంతో, 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయ రన్‌వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో-లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు.కార్యక్రమంలో యూపీ సీఎం యోగి, కేంద్రమంత్రి రమ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పైకి
# హూతీల క్షిపణి దాడి

సంప్రదింపులు జరుగుతున్న సమయంలో ఈ కీలకపరిణామం చోటుచేసుకుంది. హూతీలు మొదటిసారి కదనరంగంలోకి దిగారు. ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరాలు లక్ష్యంగా వారు క్షిపణి దాడులు నిర్వహించారు. ఇజ్రాయెల్‌పై దాడులు చేసినట్లు హూతీల ప్రతినిధి యాహ్యా సారె ధృవీకరించారు.యెమెన్ నుంచి ప్రయోగించిన క్షిపణిని గుర్తించి, దాడిని అడ్డుకున్నామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. తమ గగనతల రక్షణ వ్యవస్థలు ఈ క్షిపణిని అడ్డుకున్నాయని వెల్లడించింది. హూతీల దాడితో ప్రాణ, ఆస్తి నష్టం కలిగినట్లు తెలియరాలేదు. యుద్ధంలోకి హూతీలు రావడం చమురు మార్కెట్‌కు ఆందోళన కలిగించే అంశం. గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేసిన సమయంలో హూతీలు క్రియాశీలకంగా వ్యవహరించారు. పాలస్తీనియన్లకు మద్దతుగా ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఏడెన్ మార్గంలో వెళ్లే నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారు. అయితే నెల రోజులుగా అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం జరుగుతున్నప్పటికీ హూతీలు కనిపించలేదు. తాజా దాడి చర్చకు దారితీసింది.

# ఉగ్రభూమిగా పాకిస్థాన్

విధానాల వైఫల్యాలను స్పష్టంగా ఎత్తిచూపుతున్నాయి. గ్రీక్ సిటీ టైమ్స్ తన కథనంలో వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ సూచీలో పాకిస్థాన్ ఉగ్రవాదానికి కేంద్ర బిందువుగా నిలిచింది. 2025 సంవత్సరంలోనే దేశంలో 1,045 ఉగ్రదాడులు జరిగాయని, వాటిలో 1,139 మంది ప్రాణాలు కోల్పోయారని నివేదిక వివరించింది. మరో 1,595 మంది గాయపడగా, 655 మందిని ఉగ్రవాదులు బందీలుగా పట్టుకున్నారు. ఇండెక్స్‌లో 8.574 స్కోరుతో పాకిస్థాన్ అన్ని దేశాల కంటే ముందుంది. 2013 తర్వాత పాకిస్థాన్‌కు ఇదే అత్యంత హింసాత్మక సంవత్సరమని నివేదిక పేర్కొంది. ప్రపంచమంతటా ఉగ్రవాదం తగ్గుతుంటే, పాక్‌లో ఈ స్థాయి పెరుగుదల ఆందోళన కలిగిస్తోంది.పాకిస్థాన్‌లో జరుగుతున్న హింస భౌగోళికంగా కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని నివేదిక గుర్తించింది. ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలోనే 2025లో మొత్తం దాడుల్లో 74 శాతం, మరణాల్లో 67 శాతం నమోదయ్యాయి. ఈ ప్రాంతాలు నిరంతర అస్థిరత, బలహీనమైన ప్రభుత్వ నియంత్రణతో ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రాలుగా మారాయని నివేదిక తెలిపింది. ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దు వెంబడి దశాబ్దాలుగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉదాసీన వైఖరే ఇందుకు కారణమని విశ్లేషించింది. పాకిస్థాన్‌లోని గిరిజన ప్రాంతాలు చాలా కాలంగా పాక్షిక పాలనలో ఉండటం వల్ల అల్-ఖైదా, హక్కానీ నెట్‌వర్క్, స్థానిక ఉగ్ర సంస్థలకు సురక్షిత స్వర్గధామంగా మారాయని నివేదిక వెల్లడించింది. డ్యూరాండ్ లైన్‌కు ఇరువైపులా ఉన్న జాతి, సామాజిక బంధాలు సరిహద్దులు దాటి ఉగ్రవాదుల కదలికలకు మరింత ఆస్కారం కల్పిస్తున్నాయని పేర్కొంది. దీనివల్ల నిఘా, నియంత్రణ సంక్లిష్టంగా మారాయి. ప్రభుత్వ పాలన బలహీనంగా ఉన్న చోట ఉగ్రవాద నెట్‌వర్క్‌లు ఎలా పనిచేస్తాయో ఈ పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయని నివేదిక నొక్కి చెప్పింది. గతంలో తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, నిర్మాణ లోపాల సంచిత ప్రభావమే పాకిస్థాన్ ప్రస్తుత దుస్థితికి కారణమని గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ తేల్చి చెప్పింది. కొన్ని ప్రాంతాలలో దాడులు కేంద్రీకృతం కావడం, నిర్దిష్ట గ్రూపుల ప్రాబల్యం పెరగడం వంటివి పాక్ వ్యవస్థపై తీవ్రమైన ఒత్తిడిని సూచిస్తున్నాయి. ఈ సూచీలో పాకిస్థాన్ అగ్రస్థానానికి చేరడం అనేది ఒక సుదీర్ఘ ప్రయాణం యొక్క ఫలితమని, ఈ పరిస్థితికి దారితీసిన అంశాలు ఇప్పటికీ చురుకుగా ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది.

# మూసీని అడ్డుకుంటే శితాండవమే

కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారిందని దానిని మార్చాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, సిఎస్ రామకృష్ణారావు,డిజిపి శివధర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## బెంగాల్‌లో గెలిచాక ఢిల్లీని
# స్వాధీనం చేసుకుంటాం

బయటకు గెంటివేస్తారని హెచ్చరించారు. బెంగాల్‌కు నష్టం చేసే ప్రయత్నాలు చేస్తే బీజేపీ జాతీయస్థాయిలో దెబ్బతింటుందని అన్నారు. 'ఎస్ఐఆర్' ప్రక్రియ పేరుతో ఓటర్ల జాబితా నుంచి కొన్ని పేర్లను తొలగించడం ద్వారా ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బీజేపీ తమ గెలుపు కోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. బీజేపీ నుంచి దేశాన్ని రక్షించడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాణిగంజ్‌లోని పర్వత ప్రాంతాల్లో తరచూ కొండచరియలు విరిగిపడటం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేవారికి తమ ప్రభుత్వం గృహవసతితో పాటు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేస్తుందని హామీ ఇచ్చారు.

# ఏప్రిల్ 7న కోడెల పంపిణీ

**వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ తిప్పాపూర్ గోశాలలో వచ్చే నెల ఏప్రిల్ 7న ఉదయం 7 గంటలకు 300 కోడెలను అర్హులైన రైతులకు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.సిరిసిల్లతో పాటు ఉమ్మడి కరీంనగర్,పరిసర జిల్లాల సన్నకారు, చిన్నకారు రైతులు (1.5 నుంచి 5 ఎకరాల భూమి ఉన్న వారు) అర్హులని పేర్కొన్నారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్, వ్యవసాయ అధికారుల ధ్రువపత్రాలతో ప్రభుత్వ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జియో ట్యాగింగ్ కలిగిన కోడెలను మాత్రమే పంపిణీ చేస్తామని, వాటి సంరక్షణపై రైతులు పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఎవరికైనా
# పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుంది

అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించిందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాల్లో రాబోయే కొత్త సమీకరణాలకు ఇది సంకేతమని అన్నారు. కొత్త పార్టీ పెట్టాలనే కవిత ఆలోచనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆయన విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి కేసీఆరే ప్రధాన కారణమని బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. "కాళేశ్వరానికి కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపీ పెట్టుకుని మరీ ఆయనే దీనిని డిజైన్ చేశారు" అంటూ ఎద్దేవా చేశారు. ఆయన తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్లే ప్రాజెక్టు కుంగిపోయిందని, వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని మండిపడ్డారు. ఈ పాపమంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందని బండి సంజయ్ మండిపడ్డారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసే క్రమంలో రేవంత్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## మూసీ ఒడ్డున భారీ హోటళ్లు,
# బిజినెస్ సెంటర్ల నిర్మాణం ఎందుకు?

మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి కుంభకోణాలు, అవినీతి గురించి ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలను ప్రశ్నిస్తే ప్రతిపక్షాన్ని బెదిరించే ధోరణిలో మాట్లాడారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి బెదిరింపులు అలవాటుగా మారాయని, కానీ ఆయన బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయడానికి ఖజానాలో ఒక్క రూపాయి లేదని చెబుతున్న ముఖ్యమంత్రి, మూసీ ప్రాజెక్టు కోసం మాత్రం లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం విడ్డూరమని అన్నారు. మూసీ ప్రాజెక్టు పేరుతో అక్రమాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీ అవినీతిని ప్రశ్నిస్తే, శివతాండవం చేస్తానని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరమని అన్నారు. ముఖ్యమంత్రి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.

## 2034లో హైదరాబాద్‌లో ఒలింపిక్స్
# లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు

ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యులుగా ఉన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటుచేసిన ప్రజాప్రతినిధుల క్రీడా పోటీల కార్యక్రమంలో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. 'రంజీ క్రికెట్ మ్యాచ్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఉండేది. కానీ తెలంగాణ ఏర్పడిన తరువాత క్రీడా స్ఫూర్తి కరువైంది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చాం' అని తెలంగాణ సీఎం వివరించారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని సీఎం కప్ పోటీలను నిర్వహించామని చెప్పారు. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశం ఒలంపిక్స్ లో ఒక్క పతకం సాధించలేదని గుర్తుచేశారు.'3 కోట్ల జనాభా ఉన్న సౌత్ కొరియా 32 గోల్డ్ మెడల్స్ తెచ్చుకుంది. సౌత్ కొరియా స్పోర్ట్స్ యూనివర్సిటీకే 16 గోల్డ్ మెడల్స్ వచ్చాయి. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది' అని రేవంత్ రెడ్డి తెలిపారు. 'విద్యార్థులకు నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకుని రాణించండి. క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చాం' అని వివరించారు. దీనిపై ప్రతిపక్ష నాయకులు వివాదం సృష్టించే ప్రయత్నం చేశారని ఫుట్‌బాల్ దిగ్గజం హైదరాబాద్‌కు వస్తే మన ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది. కానీ ప్రతిపక్ష నాయకులు డ్రగ్ లార్డ్ కింగ్‌ను రాష్ట్రానికి పిలవాలని భావిస్తున్నారో నాకు తెలియదు' అని చెప్పారు. 'ఫామ్‌హౌస్ పార్టీలకు దూరంగా.. మత్తుకు దూరంగా ఉండాలని క్రీడలను ప్రోత్సహిస్తున్నాం. ఎల్బీ స్టేడియం రాజకీయ కార్యకలాపాలకే పరిమితమైంది. ఎల్బీ స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియాన్ని ప్రపంచ క్రీడా పోటీలు నిర్వహించేలా అభివృద్ధి చేయబోతున్నాం. బేగంపేట హాకీ క్రీడా మైదానాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది' అని తెలంగాణ సీఎం వెల్లడించారు. ఫుట్‌బాల్‌లో గతంలో దేశానికి మెడల్స్ తెచ్చిన ఏడుగురిలో 4 గురు మన ప్రాంతానికి చెందినవారు ఉన్నారని మళ్లీ ఆ స్థాయికి క్రీడా స్ఫూర్తిని నింపి క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పించామని చెప్పారు.

# అమరావతి నగరం ఆంధ్రప్రదేశ్ ఆత్మ

**అమరావతి** ఆంధ్రప్రదేశ్‌కు ఒకటే రాజధాని అది అమరావతేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి అజేయం, అద్భుతం, అజరామరమని అభివర్ణించారు. అమరావతిని ఎవరూ టచ్ చేయలేరని పునరుద్ఘాటించారు. శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ శుక్రవారం శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, అమరావతి ఆంధ్రప్రదేశ్ ఆత్మ అని, రాష్ట్ర భవిష్యత్తుకు పునాది అని అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5(2)ను సవరించాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని కోరారు. చట్టంలో రాజధానిని పేర్కొనేచోట 'ఎట్ అమరావతి' అనే పదాన్ని చేర్చాలని ప్రతిపాదించారు. సీఆర్డీఏ చట్టం ప్రకారం నోటిఫై చేసిన ప్రాంతాలన్నిటికీ రాజధాని పరిధి వర్తింపజేసేలా చట్ట సవరణ చేయాలని కోరారు. శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ తీర్మానాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్‌తో పాటు కేంద్ర హోంమంత్రికి పంపించారు.

ఈ తీర్మానం ప్రతుల్ని కేంద్ర హోంశాఖ కార్యదర్శికి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా పంపడం ద్వారా అధికారిక ప్రక్రియను పూర్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం 34 వేల ఎకరాల భూములను త్యాగం చేసిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో భావోద్వేగంగా ప్రసంగించారు. రైతులు ఇచ్చింది కేవలం భూమి కాదని, రాష్ట్ర భవిష్యత్తును ఇచ్చారని కొనియాడారు. ఇదే సమయంలో, గత ప్రభుత్వంపై, ప్రతిపక్ష నేత జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తున్నానని చెప్పిన వ్యక్తి, అధికారంలోకి వచ్చాక రోజుకో మాటతో ఊసరవెల్లి రాజకీయాలు చేశారు. రాజ్యాంగంలో రాజధాని అనే పదం లేదని అంటారు. వీళ్లకు ఏదైనా ప్రత్యేక రాజ్యాంగం ఉందా? వీళ్లు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అనుసరిస్తారు, దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని" అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. అమరావతికి రుణాలు రాకుండా ప్రపంచ బ్యాంకుకు ఈ-మెయిల్స్ పంపడం వంటి కుట్రలకు పాల్పడ్డారని ఆరోపించారు. తెలుగువారి చారిత్రక వైభవాన్ని గుర్తుచేస్తూ, కృష్ణానది తీరంలోని అమరావతిని రాజధానిగా చేసుకుని శాతవాహనులు పాలించారని చంద్రబాబు అన్నారు.

# చేనేత, వస్త్ర సాంకేతికతలో ప్రత్యేక కోర్సులలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి

**– మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**

అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి : డిప్లొమా–స్థాయి విద్యకు ప్రాధాన్యతనిస్తూ చేనేత , వస్త్ర సాంకేతికతలో ప్రత్యేక కోర్సులను అందిస్తుందని, అర్హులైన వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ తెలంగాణ ప్రభుత్వ చేనేత , జౌళి శాఖ పరిపాలనా నియంత్రణలో నడుస్తున్న కేఎల్బి ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకు మొదటి సంవత్సరానికి గాను అభ్యర్థులు పదవ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఇంగ్లీషు ఒక సబ్జెక్టుగా కలిగి ఉండాలన్నారు. ప్రవేశాల ప్రక్రియలో తెలంగాణ ప్రభుత్వ రిజర్వేషన్ విధానాన్ని అనుసరిస్తుందన్నారు. అభ్యర్థుల వయస్సు గరిష్ఠంగా 23 సంవత్సరాలు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల కోసం గరిష్ట వయస్సు 25 సంవత్సరాలు. ఇది 2026–27 విద్యా సంవత్సరం జూలై 16 నాటికి వర్తిస్తుందన్నారు.సీబీఎస్ఈ ఇతర విద్యా బోర్డులు 10వ తరగతి పరీక్షలకు గ్రేడింగ్ విధానాన్ని అమలు చేస్తున్నందున, అభ్యర్థులు తమ మార్కుల ధృవీకరణ పత్రాలను (సీబీఎస్ఈ లేదా సంబంధిత బోర్డు) దరఖాస్తుతో సమర్పించాలి. మెరిట్ జాబితా 10వ తరగతి మార్కుల ఆధారంగా మాత్రమే ఎంపిక చేయబడతుందన్నారు. అంతే కాకుండా గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం విషయాలతో 10o2 ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 2వ సంవత్సరంలో (లేటరల్ ఎంట్రీ) ప్రవేశం కల్పిస్తారని, కోర్సులో చేరిన ప్రతి విద్యార్థికి మూడు సంవత్సరాల పాటు నెలకు రూ. 2,500 లు స్టైపెండ్‌ను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. ఇట్టి సదవకాశాన్నిఅర్హులైన వారు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య అందజేత



**వెల్దండ మార్చి 28 (అక్షర గళం)** వెల్దండ మండల కేంద్రానికి చెందిన వానరాశి చంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ వెల్దండ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య రూ, 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు కార్యక్రమంలో వార్డు సభ్యులు మాజీ ఎంపిటిసి చలిచీమల నిరంజన్, వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్ జంగిలి ఆనంద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము నాగేష్, మట్ట శ్రీను, మావిళ్ళ గణేష్, కోట్ల శేఖర్, బెట్టి సైదులు, శివ, సిద్దు,గొడుగు శివ వానరాశి రాములు శివ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ మార్చి 28 (అక్షర గళం)** వెల్దండ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు వెల్దండ మండల కేంద్రంలోని తొమ్మిదో వార్డులో నూతన సీసీ రోడ్డు పనులను శనివారం సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ ఉపసర్పంచ్ ఎర్ర శ్రీను కార్యదర్శి గిరి వార్డు నెంబర్ సభ్యులు లతో కలిసి నూతన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వెల్దండ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో 9వ వార్డు నెంబర్ సభ్యులు ముదిగొండ కవిత రమేష్ వాణి పురుషోత్తం చారి గుద్దేటి కిష్టాల్ మల్లేశ్వరి రంగనాథం మసిగుండ్ల వెంకటేష్ పిల్లి దేవేందర్ శేఖర్ రేవెల్లి మానస రాజు రాఘవరెడ్డి మట్ట నాగేశ్వర్ గౌడ్ వేణు తుంగ శ్రీనివాసులు మట్ట నాగార్జున ప్రశాంత్ ఎండి ఖలీల్ ఎండి అఖిల్ మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వెల్దండ మార్చి 28 (అక్షర గళం)** వెల్దండ మండల కేంద్రానికి చెందిన వానరాశి చంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వెల్దండ గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతురాలి కుటుంబ సభ్యులని పరామర్శించి అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అందజేశారు ఈ కార్యక్రమంలో మట్ట నిరంజన్ గౌడ్ కొయ్యల పుల్లయ్య వెంకటయ్య సమీర్ బాబా షబ్బీర్ రాములు వెంకటయ్య శివ ప్రశాంత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు





తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

# తెలంగాణ రౌండప్

**శనివారం - 28 మార్చి 2026 - పేజీలు**

## ఎంపీ ఎమ్మెల్యే సహకారంతో పడకల్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా

# ముందుకు సాగుతాం

**– ప్రభాకర్ రెడ్డి డోకురి సునీత ప్రభాకర్ రెడ్డి**





**కల్వకుర్తి మార్చ్ 28 (అక్షర గళం):** గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పడకల్ గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కల్వకుర్తి



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముందుకు సాగుతున్నట్లు పడకల్ సర్పంచ్ జోకూరి సునీత ప్రగభాకర్ రెడ్డి అన్నారు శనివారం తలకొండపల్లి మండలం గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎన్ఆర్ఇజిఎస్ లో మంజూరైన ఐదు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు పనులను భూమి పూజ చేసి పనులను గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఉప సర్పంచ్ జినుకుంట్ల రాఘవేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు అనంతరం సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులతో పాటు అభివృద్ధి పరుస్తున్నామని గ్రామ ప్రజల అభివృద్ధి దేయంగా నాగర్ కర్నూల్ ఎంపీ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహాయ సహకారాలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గత పదేండ్లుగా గ్రామంలో మంచినీటి కొరత ఉండేదని 10 లక్షల నిధులు వెచ్చించి పైప్ లైన్ తో పాటు బోరు మోటారు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా విద్యుత్ దీపాలతో పాటు మురుగు కాలువల నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని ప్రతి పైసా గ్రామ అభివృద్ధికె ప్రాధాన్యతను ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి వార్డు సభ్యులు జోగు విజయ్ జిల్లెల్ల సుహాసిని గురిగళ్ళ రాధికా రమేష్ బండగాళ్ల చందు చవిటి విజయమ్మ జనగే నరసింహ చెవిటి విజయ్ కుమార్ గ్రామ నాయకులు మహిళలు పెద్దలు డోకూరి ప్రభాకర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు పులిహోర వితరణ





కల్వకుర్తి, మార్చ్ 28(అక్షరగళం): శ్రీరామనవమి వేడుకల సందర్భంగా కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్ లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కల్వకుర్తి ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ ప్రయాణికులకు అంబలి మంచినీటితోపాటు పులిహోరను వితరణ చేశారు. సిరిసనగండ్ల జాతరకు వెళ్లే ప్రయాణికులతో పాటు ప్రయాణికులకు ఎంతో సౌకర్యం కల్పించినందుకు ప్రయాణికులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు ఆర్యవైశ్య మహాసభ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వేసవికాలంలో ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని అంబలి కేంద్రంతో పాటు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సేవా తత్పరానికి నిదర్శనమని ఎంతోమంది పేదలకు ఆసరాగా నిలుస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్ దాచేపల్లి శ్రీనివాసులు తిరుపతయ్య డాక్టర్ శ్రీనివాసులు పోల శ్రీధర్ నరేష్ చంద్రమౌళి శివ ఇరువంటి రమేష్ ఆర్యవైశ్య సంఘం సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు తింటున్న పశువులు



అక్షర గళం, కుత్బుల్లాపూర్ : జిహెచ్ఎంసి పరిధి కొంపల్లి సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ లోని లాస్ట్ బస్ స్టాప్ వద్ద పేరుకపోయిన చెత్తలో పశువులు ప్లాస్టిక్ కవర్లు తింటున్నాయి. అవగాహన లేని వారు రోడ్లపై చెత్త వేయడం నేరం ప్రమాదకరమన్నారు. దొరికితే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేత



**కల్వకుర్తి మార్చ్ 28 (అక్షర గళం):** కల్వకుర్తి మండల పరిధిలోని గుండూరు గ్రామానికి చెందిన పోతుగంటి కృష్ణయ్య అకస్మికంగా మృతి చెందాడు ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్ గ్రామ సర్పంచ్ అయినయిని లక్ష్మమ్మ ద్వారా సమాచారం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి శనివారం తక్షణ ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు

బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేందర్ నాగేంద్రం జానీ పోతురుపల్లి కృష్ణయ్య సత్యనారి పోతనపల్లి శేఖర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా
# శ్రీరామనవమి వేడుకలు



అక్షర గళం, గార్లదిన్నె : శ్రీరామనవమి సందర్భంగా లోలూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని వేద పండితులు హరినాథ్, మోహన్ స్వామి ఆధ్వర్యంలో బాజా భజంత్రీల మధ్య అంగరంగ వైభవంగా జరిపారు.ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణం కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో హాజరై కనులార తిలకించారు.సాయంత్రం ఆంజనేయ స్వామివారిని ఎడ్ల బండిపై ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి కొండయ్య, అనంత చౌదరి, కరణం ఓబులేష్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గాలి వాన లాంటి విపత్తుల వచ్చినప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** గాలి వాన లాంటి విపత్తుల వచ్చినప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కాలనీ మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం సాయంత్రం గాలివానకు 9 గంటలకు కరెంటు పోయి వచ్చి మళ్లీ ఒంటిగంట వరకు కరెంటు లేకపోవడంతో కరెంట్ ఆఫీస్ వద్ద రాత్రి ఒంటిగంటకు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎడీఈ వీరేశం , ఏఈ కృష్ణ లను కలిసి సమస్యను వివరించారు. గాలి వాన లాంటి విపత్తుల వచ్చినప్పుడు సిబ్బంది అప్రమత్తంగా లేకపోతే కాలనీవాసులు ఇబ్బంది పడతారన్నారు. 12 గంటల నుంచి కరెంట్ రాకపోవడంతో సబ్ స్టేషన్ కరెంటు కార్యాలయానికి వెళ్లి వారితో గట్టిగా మాట్లాడగా మెయిన్ లైన్ కట్ అయిన నేపథ్యంలో తొందరగా చేపట్టాలన్నారు. ఎండాకాలం వచ్చింది నేపథ్యంలో కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అని ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ నాయక్ నగర్ వాసులు అపురూప కాలనీవాసులు అక్కడికి చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పోందెందురు రుణాలు

అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి : మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందిచాలనే లక్ష్యంతో షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా వారు పలు పథకాలకు లోన్లు ప్రకటించారు. "ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26ఫేస్-2" (కింద ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు, (తిచక్ర ఎలక్ట్రికల్ ఆటో (ప్యాసింజర్/ గూడ్స్) వాహనాలు, సోలార్ యూనివర్సల్ పంప్ కం(టోల్ , వ్యవసాయ అనుబంధ భాగాల యూనిట్లు, వ్యవసాయ డ్రోన్ (సేవలు), వ్యవసాయ యంత్రాల సాధారణ అద్దె కేంద్రం (5గురి గ్రూపుకు),(2)బర్రెలు, పట్టు పరిశ్రమకు సంబంధించి మల్బరీ సాగు,చాకీ కేంద్రం,నీటి పారుదల సౌకర్యంతో కూడిన కిసాన్ నర్సరీ, ఉద్యానవన పంటలు కూరగాయల పందిళ్లు / ఆయిల్ పామ్ మొదలైన పథకాలకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 21-50 సం,,లు కల అభ్యర్థులు ఉపాధి హామీ పథకాలకు , 21-60 సం,,లు కల అభ్యర్థులు భూసంబంధ, వ్యవసాయ/ సోలార్ పరికరాల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థి సంవత్సర ఆదాయం (గామీణ (పాంతాల వారికి రూ.1.50 లక్షలు , పట్టణ / మున్సిపాలిటీ (పాంతాల వారికి రూ.2.00 లక్షలు మించి ఉండరాదన్నారు. మీ-సేవ నుండి పొందిన కులం, ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డ్, ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ , పర్మనెంట్ (డ్రైవింగ్ లైసెన్స్, పట్టదారు పాస్ పుస్తకం కలిగిన దారిద్ర్య రేఖకు దిగువన కల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత , ఆసక్తికల షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు TGOBMMS ఆన్లైన్ పోర్టల్ https://tgobmm-snew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు తేదీ:02.04.2026 వరకు నమోదు చేసుకోవచ్చును. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ఎస్.సి.కార్పోరేషన్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా, రూమ్ నెం.S-16, Ph.No. 040-24020610, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము, కలెక్టరేటు నందు సంప్రదించాలని కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్
# కేటీఆర్‌ను కలిసిన జూపల్లి భాస్కరరావు



**కల్వకుర్తి మార్చ్ 28 (అక్షర గళం):** కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు వెల్దండ సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు ఇటీవల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు.

# 105 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత.

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .




ఆదిలాబాద్ మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని ఈ అధినాతన సమాజంలో మనకు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. పోగొట్టుకున్న వాటిని పొందాలంటే, బాధితులు వెంటనే .తిని అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాలతో వీరు గత 30 రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి 105 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగింది. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజు నుండి ఇప్పటివరకు ఒక సంవత్సర కాలంలో 1100 మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టడం జరిగింది. ఇలా ఇంత మొత్తంలో రాబట్టడం జిల్లా చరిత్రలోనే ప్రథమం, మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా మొబైల్ ఫోన్ దొంగతనాలు జరిగే ప్రాంతాలు రైతు బజార్, రిమ్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇళ్లలో దొంగతనాలు, బంధువులకు ఫోన్ చేస్తానంటూ ఫోన్ తస్కరించడం లాంటివి జరుగుతున్నాయని వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను తిరిగి ఇచ్చే క్రమంలో స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 105 మొబైల్ ఫోన్లు (దాదాపు 15.8 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అందుకున్న బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే దగ్గర్లో ఉన్న సంబంధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. మొబైల్ దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగిందని. దొంగలించిన పడిన మొబైల్ ఫోన్ల కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జైశెట్టి రమణయ్య మరణం చరిత్రకు తీరని లోటు

## చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ



జగిత్యాల చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున స్వర్గస్తులైన జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ చరిత్రకారులు జైశెట్టి రమణయ్య పార్థివ దేహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పోతరవేణి తిరుపతి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చరిత్ర పితామహునిగా ప్రసిద్ధిచెందిన జైశెట్టి రమణయ్య మరణం తెలంగాణ చరిత్రకు, ఈ ప్రాంత చరిత్రకారులకు తీరనిలోటు అని అన్నారు.తెలంగాణ చరిత్రకు ఆయన చేసిన సేవలను అమోఘమని, జగిత్యాల పట్టణంలోనే మొదటి ఏం.ఏ పట్టభద్రుడు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సోషల్ సైన్సెస్ లో మొదటి డాక్టరేట్ పట్టభద్రుడుగా అయన మాకు ఆదర్శనీయులు. వారు రాసిన చాళుక్య- కాకతీయ దేవాలయాల చరిత్ర, దక్షిణ భారత దేవాలయాల చరిత్ర అనే గ్రంధాలు దక్కన్ వాస్తు శిల్పకళా రీతులను తెలుసుకోవడానికి గొప్ప ప్రామాణికం అన్నారు. అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా చరిత్ర సంస్కృతి గ్రంథం మొత్తం తెలంగాణ జిల్లా చరిత్ర రచనలకే మార్గదర్శనం. జగిత్యాల జిల్లా చరిత్ర సంస్కృతి, తెలంగాణలో ప్రముఖ దేవాలయాలు,కోటలు అనే గ్రంధాలు నేటి చరిత్ర పరిశోధకులకు ఎంతో ఉపయుక్తం అని పేర్కొన్నారు.ఇక అన్నింటి కంటే ముఖ్యంగా ఆయన చరిత్రకారుడిగా నిత్యజీవితంలోని, సమకాలీన సంఘటనలను డైరీ రూపంలో రాయడం చరిత్రలోనే ఒక నూతన ఒరవడి. దాదాపు 58 ఏళ్ళ చరిత్రను డైరీ రూపంలో రాయడం ఆయనకే చెల్లిందన్నారు.రమణయ్య జీవితాంతం చరిత్ర బోధన, పరిశోధన, రచనల పట్ల ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత ఈ ప్రాంత చరిత్రను ఇక్కడి ప్రతి విద్యార్థికి బోధించాలని అందుకై ఇంటర్మీడియట్ స్థాయి నుంచి డిగ్రీ వరకు అన్ని కోర్సుల్లో చరిత్రను తప్పనిసరి సబ్జెక్టు చేయాలని కలలుగన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్, నరేష్, నిర్మల, రజిత తదితరులు పాల్గొన్నారు.

# వేలూరు గ్రామంలో పోలీసుల భారీ తనిఖీలు

## - 21 వాహనాలు, 14 ఆయుధాలు స్వాధీనం

**చిలకలూరిపేట:** పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, నరసరావుపేట డివిజన్ పరిధిలోని చిలకలూరిపేట రూరల్ మండలం వేలూరు గ్రామంలో పోలీసులు శనివారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నరసరావుపేట డిఎస్పి హనుమంతరావు పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో సబ్ డివిజన్ పరిధిలోని సి.ఐలు, ఎస్.ఐలు మరియు భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామంలోని ప్రతి వీధిని జల్లెడ పట్టిన పోలీసులు, సరైన పత్రాలు లేని 21 ద్విచక్ర వాహనాలను మరియు 14 ప్రాణాంతక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూనియోజకవర్గంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు మరియు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.ప్రస్తుతం విద్యార్థులు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలవుతుండటం ఆందోళనకరమని, అలవాట్లకు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# విద్యార్థుల భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర లో ఉత్తమ ఫలితాలు వస్తాయి.

## కమిషనర్ ఎన్.మౌర్య.



స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో విద్యార్థుల భాగస్వామ్యంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం ఎస్వీయు ఆడిటోరియం వద్ద "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూటీన్స్" టీమ్ తో చెత్త నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఎస్వీయు రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, మాజీ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ లు పాల్గొని చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎస్వీయు లైబ్రరీ వద్ద పరిసరాలు శుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జనవరి 2025 నుంచి ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు ప్రత్యేక తీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు

. జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్ థీమ్ తో యూనివర్సిటీ లో చెత్త నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గత ఏడు సంవత్సరాల ముందు నుండి నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామని తెలుప్పారు. అయినా పలు చోట్ల వినియోగం జరుగుతోందని తెలిపారు. ఇన్స్టిట్యూషన్ లోని విద్యార్థుల్లో మార్పు వస్తే ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిర్మూలించవచ్చునని తెలిపారు. మన దగ్గర ఉత్పత్తి అయ్యే చెత్తను మనమే నిర్వహణ చేస్తే మనం మొక్కలకు వినియోగించ వచ్చునని తెలిపారు. పొడి చెత్త రిసైకిల్ చేయించాలని తెలిపారు. జీరో వేస్ట్ కొరకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

ఫోర్ బిన్ సిస్టం ద్వారా తడి, పొడి, ప్రమాదకర వ్యర్తాలు, ఈ వేస్ట్ అనే నాలుగు రకాలుగా చెత్త ను వేరు చేసి ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హోమ్ కంపోస్ట్ చేసి మొక్కలకు ఎరువుగా వినియోగించుకునేలా విద్యార్తులు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎనర్జీ ఏఫిషియేన్సీ లో భాగంగా ఎల్.ఈ.డి. లైట్స్ వినియోగించడం, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వంటివి చేయాలని తెలిపారు. తద్వారా ఎనర్జీ వినియోగం తగ్గి పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. స్ట్రీట్ ప్లే చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్మీ ఉచిత కోచింగ్ సెంటర్ లో
# పేర్లు నమోదు చేసుకోండి

## ఎక్స్ ఆర్మీ మహేష్

వనపర్తి వనపర్తి డిస్టిక్ లో జై జవాన్ జై కిసాన్ ఫ్రీ డిఫెన్స్ అకాడమీ మొదలవుతుంది అకాడమీ కోచ్ సెల్ నెంబర్ 7093980623పేదింటి రైతన్న బిడ్డల కలలను, ఆశయాలను, తీర్చేందుకు ఫ్రీ ఫిజికల్ ట్రైనింగ్, ఫ్రీ ఎడ్యుకేషన్, హాస్టల్ వసతి కల్పించబడుతుంది, అగ్ని వీర్ ఆర్మీ భారత సైన్యంలో అగ్ని వీర్ నియామకాలు 25000+ ఖాళీలు ఉన్నాయి ఫిబ్రవరి 13 నుండి మొదలుకొని ఏప్రిల్ 1వ తేదీ ముగియనున్నాయి, కాబట్టి 10వ తరగతి, ఇంటర్ పాసైన విద్యార్థులు, వయసు 17, 1/2 నుండి 22 ఏండ్ల మధ్య ఉండాలి (01 జులై 2005- 01 జూలై 2009 మధ్య జన్మించి ఉండాలి, ఇందుట్లో గాను పోస్టులు జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, ట్రేడ్స్ మెన్, నర్సింగ్, నర్సింగ్ అసిస్టెంట్ ,ఉమెన్ మిలట్రీ పోలీస్, ఒక వ్యక్తి రెండు పోస్టులకు అప్లికేషన్ చేసుకోవచ్చు టెన్త్ క్లాస్ ఉన్నవాళ్లు జనరల్ డ్యూటీ, ట్రేడ్స్ మాన్, కు అప్లై చేసుకోవచ్చు. ఇంటర్ ఎంపీసీ ఉన్నవాళ్లు టెక్నికల్, బైపిసి ఉన్నవాళ్లు నర్సింగ్ అసిస్టెంట్, నర్సింగ్, క్లర్క్, అండ్ జనరల్ డ్యూటీకి కూడా అప్లికేషన్ చేసుకోవచ్చు, (నర్సింగ్ అసిస్టెంట్, నర్సింగ్) పర్మనెంట్ డ్యూటీ అగ్ని వీర్ ఆర్మీ లాస్ట్ డేట్ ఏప్రిల్ 1 లోగా ముగియబోతుంది, కాబట్టి ప్రతి ఒక్కరు హరహత ఉన్న అభ్యర్థులు ఆన్లైన్ అప్లికేషన్ చేసుకోగలరు

# సామాజిక తనిఖీ. ప్రజా వేదిక



హోళగుంద మండల కేంద్రంలో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపీడీఓ విజయలలిత ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులకు 18వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించారు.ఈ సామాజిక తనిఖీ బహిరంగ సమావేశానికి ప్రొసైడింగ్ అధికారి(డ్వామా పిడి)గా మాధవీలత హాజరైయ్యారు. జరిగినది.

ఈ సందర్భంగా ప్రొసైడింగ్ అధికారి మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను 1141 పనులు జరిగాయాని,ఇందుకు గాను రూ.151556151/- లు వినియోగించడమైనది.మరియు సామాజిక తనిఖీలో రూ.13246/- రికవరీకి ఆదేశించి రూ.1350/- లను పెనాల్టీ కూడా విధించడమైనదన్నారు.ఈ మొత్తాన్ని సంబధిత సిబ్బంది నుండి రికవరీ చేయవలసినదిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిఓ సకీలబేగం,ఎపిడి లోకేశ్వర్, ఎస్ ఆర్ పి కాంతయ్య,ఏవిఓ ఆదినారాయణ,ఏఈ యమునప్ప,వర్మ,ఏపీఓలు తిమ్మారెడ్డి,భక్తవత్సలం,ఈసి సూర్యప్రకాష్,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,మేట్లు,డిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిలో ఇప్పుడు 'కుస్తీ' కూడా

పెద్ది'పై రోజు రోజుకీ అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, రెండు పాటలూ ఫ్యాన్స్ కి నచ్చేశాయి. పాటలైతే? యూ ట్యూబ్ లో కొత్త రికార్డుల్ని సృష్టించాయి. ఇప్పుడు రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల చేశారు. 45 సెకన్ల ఈ గ్లింప్స్ లో చరణ్ వన్ మాన్ షో కనిపించింది. చరన్ తప్ప.. ఎవరిపైనా కెమెరా ఫోకస్ చేయలేదు. ఒక వేళ మరొకరు ఉన్నా, కళ్లు చరణ్ పై మాత్రమే ఉంటాయి. ఎందుకంటే చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ ఆ రేంజ్లో ఉంది. కండలు తిరిగిన దేహం, చేతిలో గద..మైదానంలో కుస్తీ పట్లు.. ఈ యాక్షన్ హంగామా అంతా ఫ్యాన్స్ కి నచ్చేలా ఉంది. ఇప్పటి వరకూ 'పెద్ది' అంటే క్రికెట్టే అనుకొన్నారు. కానీ ఇప్పుడు 'కుస్తీ' కూడా వచ్చింది. మైదానంలో చరణ్ కుస్తీ కోసం రంగంలోకి దిగడం 'ఆటేనా పొగరు' అని చెప్పడం.. ఇవన్నీ చరణ్ క్యారెక్టర్ని మరింత ఎలివేట్ చేశాయి. చరణ్ని ఇప్పటి వరకూ ఇలా చూడలేదు అభిమానులు. బుచ్చిబాబు చరణ్ని కొత్తగా చూపించడంలో సక్సెస్ అయ్యాడు. 'పెద్ది'లో ఇప్పటి వరకూ క్రికెట్, కుస్తీ చూపించారు. అయితే వీటికి మించిన ఆటలెన్నో పెద్దిలో ఉండబోతున్నాయి. అవన్నీ ఒకొక్కటిగా రివీల్ చేయబోతున్నారు.

# జక్కన్న.. 'వారణాసి' లెక్క వేరు.

రాజమౌళి వారణాసి గ్లింప్స్ని ఎంత పెద్ద స్థాయిలో విడుదల చేశారో గుర్తుండే ఉంటుంది. దేశం మొత్తమ్మీదే అలాంటి ఈవెంట్ జరగలేదు. ఈ ఒక్క ఈవెంట్? ఈ సినిమాకి గ్లోబల్ స్థాయిలో ప్రచారాన్ని తీసుకొచ్చింది. సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు ఆ సినిమా గురించి గానీ, కథ గురించి కానీ, పాత్రల గురించి కానీ మాట్లాడడు రాజమౌళి. అసలు అంత స్పేస్, టైమ్ ఉండదు. కానీ.. 'వారణాసి' లెక్క వేరు. ఇంటర్నేషనల్ మీడియాకు ప్రత్యేకమైన ఇంటర్వ్యూలు ఇచ్చాడు జక్కన్న. మహేష్, పృథ్వీరాజ్, ప్రియాంక చోప్రా కూడా ఈ సెషన్స్ లో పాల్గొన్నారు. ఈ సినిమాలోని మహేష్ పాత్ర గురించి, కథా నేపథ్యం గురించిన లీకులు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు సెట్స్ ఎలా ఉంటాయో మీడియాకు ముందే లీక్ చేశాడు జక్కన్న.వారణాసి' ని రాజమౌళి తెలుగు సినిమాలానో, భారతీయ సినిమాలానో చూడడం లేదు. దీన్ని ఓ ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ గా చూస్తున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో ఈ సినిమా పేరు వినిపించాలంటే ముందు నుంచీ ప్రమోషన్లు చేసుకొంటూ రావాలి. ఇప్పుడు జక్కన్న చేస్తోంది అదే.

### ఏప్రిల్ 5న బెల్లంకొండ సాయి

# శ్రీనివాస్ నిశ్చితార్థం

యువ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పెళ్లి చేసుకోబోతున్నారు. ఇటీవలే హైదరాబాద్ లో ఓ ఫంక్షన్ కూడా చేశారు. ఏప్రిల్ 5న నిశ్చితార్థం జరగబోతోంది. ఇప్పుడు పెళ్లికి ముహూర్తం కూడా ఫిక్సయ్యింది. ఏప్రిల్ 29న తిరుపతిలో నిడారంబరంగా పెళ్లి చేసుకోబోతున్నారు. మే1న హైదరాబాద్ లో రిసెప్షన్ ఏర్పాటు చేశారు.

పెళ్లి సింపుల్ గా చేసుకోవాలని ఇరు కుటుంబాలూ భావించడంతో ఈ నిర్ణయం తీసుకొన్నారు. కావ్యారెడ్డితో కొంతకాలంగా ప్రేమలో ఉన్నారు బెల్లంకొండ. ఇరు కుటుంబాలూ పెళ్లికి 'ఓకే' చెప్పడంతో లైన్ క్లియర్ అయింది. అల్లుడు శ్రీను' తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టారు బెల్లంకొండ. ఇటీవల 'కిష్కిందపురి'తో మంచి హిట్టు కొట్టారు. ప్రస్తుతం ఆయన చేతిలో మూడు సినిమాలున్నాయి

# కనిష్టస్థాయికి చేరిన రూపాయి

భారత ఆర్థిక వ్యవస్థకు కీలకమైన కరెన్సీ మార్కెట్లో భారీ కుదుపు చోటు చేసుకుంది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ముఖ్యంగా పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ వాతావరణం భారత రూపాయిని కోలుకోలేని దెబ్బ తీశాయి. కొన్ని రోజులుగా ఒత్తిడికి లోనవుతున్న రూపాయి, శుక్రవారం ట్రేడింగ్లో గతంలో ఎన్నడూలేని విధంగా అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయి ఇన్వెస్టర్లను ఆందోళనలోకి నెట్టింది

అంతర్ బ్యాంక్ విదేశీ మారకపు మార్కెట్ ట్రేడింగ్లో రూపాయి విలువ భారీగా క్షీణించింది. ఒక దశలో డాలర్తో పోలిస్తే 94. 84వద్ద ఆల్టైమ్ కనిష్ట స్థాయిని తాకింది. ఈ ట్రేడింగ్ సెషన్లో రూపాయి 94. 18 వద్ద బలహీనంగా ప్రారంభమై, క్రమంగా పతనం అవుతూ 94. 50 మార్కును దాటి, చివరకు 94. 8125 వద్ద ముగిసింది.

# వైరల్ అవుతున్న కోసింది కొయగూర

గరివిడి లక్ష్మి సినిమా నుంచే మరో కొత్త పాట 'కోసింది కొయగూర' అందర్నీ ఆకట్టుకుంటూ విపరీతంగా వైరల్ అవుతోంది. ఇక 'కోసింది కొయగూర' సాంగ్లో హీరోయిన్ ఆనంది డ్యాన్స్ స్పెషల్ అట్రాక్షన్ . సినిమాల్లో ఎక్కువగా సైలెంట్ రోల్స్ లో కనిపించే ఈ అమ్మడు ఇప్పుడీ సాంగ్ లో అదరగొట్టింది. చక్కగా చీరకట్టులో ఫుల్ ఎనర్జీతో డ్యాన్స్ చేసింది. హీరోలకు ఏ మాత్రం తగ్గకుండా స్టెప్పులేసింది. ఈ పాటను చూసిన వారంతా ఆనంది డ్యాన్స్ కు ఫిదా అవుతున్నారు. ఆనందిలో ఈ ట్యాలెంట్ కూడా ఉందా? అని క్రేజీ కామెంట్స్ పెడుతున్నారు. ఆనందితో పాటు మరో నటుడు రాగ్ మయూర్ ప్రజెన్స్, డ్యాన్స్ మూమెంట్స్ ఈ ఫోక్ సాంగ్ కు మరింత జోష్ ను అందించాయి. 'కోసింది కొయగూర' జానపదం సాంగ్ ను చరణ్ అర్జున్ కంపోజ్ చేశారు.

# ముదురుతున్న ఎండలు

ఏపీలో వేసవి తాపం అప్పుడే పీక్ స్టేజ్కు చేరుతోంది. మార్చి నెల ముగియకముందే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. పలు జిల్లాల్లో ఎండ తీవ్రత పెరగనుందని, ఈ మేరకు 41 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా ప్రకారం.. 9 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 32 మండలాల్లో సాధారణ వడగాలులు వీస్తాయి. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, మరియు ఎన్టీఆర్ జిల్లాల్లోని పలు మండలాలపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో 40 నుండి 42శీఅ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని హెచ్చరించారు. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, లేదా టోపీ పెట్టుకొని వెళ్లాలని తెలిపారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# తిరుపతిలో చెడ్డీ గ్యాంగ్

**తిరుపతి** టెంపుల్ సిటీ తిరుపతిలో చెడ్డీ గ్యాంగ్ హల్చల్ చేసింది. అయితే.. చోరీ ప్రయత్నంలో చెడ్డీ గ్యాంగ్ విఫలం అయ్యింది. వివరాల ప్రకారం.. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రఘునాథ రిసార్ట్స్ లో ఉంటున్న డాక్టర్ సునంద కుమార్ రెడ్డి ఇంట్లోకి ప్రవేశించిన చెడ్డీ గ్యాంగ్ చోరీకి ప్రయత్నించకుండానే వెనుతిరిగింది.

ముగ్గురు దొంగల చెడ్డి గ్యాంగ్ అర్ధరాత్రి 2.20 గంటల సమయంలో సునంద కుమారి ఇంటి వద్దకు చేరుకుంది. చెడ్డి గ్యాంగ్ లోని ఒక దొంగ మాత్రమే ఇంట్లోకి చొరబడగా.. మిగతా ఇద్దరూ ఇంటి బయట ఉండిపోయారు. అర్ధరాత్రి 2:20 నుంచి 3.30 గంటల దాకా గంటకు పైగానే ఇంట్లోనే ఉన్న దొంగ చోరీకి ప్రయత్నించాడు. అయితే మూడు బెడ్ రూముల్లో నిద్రిస్తున్న డాక్టర్ సునంద కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు అప్రమత్తమయ్యే లోపే చెడ్డీ గ్యాంగ్ కు చెందిన దొంగ పరారయ్యాడు. సునంద కుమార్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన తిరుపతి రూరల్ పోలీసులు.. దర్యాప్తు ప్రారంభించారు.

చెడ్డీ గ్యాంగ్ సంచరించిన ప్రాంతాల్లోని సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన దృశ్యాలను సేకరించారు. ఫింగర్ ప్రింట్స్ సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. చెడ్డీ గ్యాంగ్ ఇంట్లో ఎలాంటి చోరీకి పాల్పడలేదని తేల్చారు. చెడ్డీ గ్యాంగ్ సంచరిస్తుందన్న సమాచారంతో .. తిరుపతి ప్రాంతంలో ఒక్కసారిగా కలకలం రేపింది.. అయితే.. చెడ్డీ గ్యాంగ్ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నామని.. ఎవరైనా అనుమానంగా కనిపిస్తుంటే.. సమాచారం ఇవ్వాలని తిరుపతి రూరల్ పోలీసులు కోరారు.

# ఏప్రిల్ 2న పార్లమెంట్ ముందుకు రాజధాని బిల్లు

**విజయవాడ,** భారత్లో రాష్ట్రాల రాజధానులు ఎలా నిర్ణయమవుతాయి? ఈ ప్రశ్న చాలా మందికి సందేహం కలిగిస్తుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ విషయంలో గత 12 సంవత్సరాలుగా ఈ అంశం రాజకీయ, న్యాయపరమైన, ఆర్థిక సమస్యగా మారింది. చంద్రబాబు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ యాక్ట్ 2014ని సవరించి అమరావతిని రాజధానిగా చట్టపరంగా నిర్ధారించాలని ప్రయత్నం చేస్తోంది. అసలు రాజధాని నిర్ణయాధికారం ఎవరిది, ఏపీ పరిస్థితులేంటీ, చట్ట సవరణద్వారా ఎలాంటి రక్షణ దక్కుతుంది, భవిష్యత్ ప్రభుత్వాలకు అధికారం ఉండదా అన్న మౌలిక విషయాలు తెలుసుకుందాం. ఒక రాష్ట్ర రాజధాని ఎక్కడ ఉండాలి అనేది రాజ్యాంగంలో స్పష్టంగా లేదు. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్లోని స్టేట్ లిస్ట్ (లిస్ట్ ఎఎ)లో లా అండ్ ఆర్డర్, పబ్లిక్ హెల్త్ , భూమి, పరిపాలన వంటి అంశాలు రాష్ట్రాల అధికారాల జాబితాలోకే వస్తాయి. కాబట్టి రాష్ట్ర మంత్రివర్గమే రాజధానిపై నిర్ణయం తీసుకునే అధికారం కలిగి ఉంది. ఆ తర్వాత రాష్ట్ర శాసనసభ ఆమోదం పొందాలి. కానీ ఒక రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పుడు లేదా విభజించినప్పుడు పార్లమెంటుకు జోక్యం చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం పార్లమెంట్ కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేయవచ్చు, సరిహద్దులు మార్చవచ్చు, ప్రత్యేక నిబంధనలు చేర్చవచ్చు. ఆ ప్రత్యేక నిబంధనలు అనే వెసులుబాటు ద్వారానే రీఆర్గనైజేషన్ సమయంలో రాజధాని ఏర్పాటు కేంద్రం-రాష్ట్రం ఇద్దరి డొమైన్ అవుతుంది. చట్టంలోని సెక్షన్ 5లో "ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండింటికీ హైదరాబాద్ 10 సంవత్సరాల వరకు సంయుక్త రాజధానిగా ఉంటుంది" తర్వాత తెలంగాణకు రాజధాని అవుతుంది. ఈలోగా ఏపీ కొత్త రాజధాని ఏర్పాటు చేసుకోవాలి అని మాత్రమే ఉంది. అందుకు శివరామకృష్ణన్ కమిటీ అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని మాత్రమే చెప్పింది. కానీ ఎక్కడ ఉండాలి, ఎప్పుడు ఏర్పాటు చేయాలి అనేది స్పష్టం చేయలేదు. పార్లమెంట్ "బిష్ట్రవతీవ బష్ట్రజీశ్రీశ్రీ ఎవ జీ నివలి ఇజీజూతిబిజీశ్రీ" అని చెప్పి స్థలం, నిర్మాణం, టైమ్లైన్ ఏం నిర్దేశించలేదు. ఇది రాష్ట్రానికే స్వేచ్ఛ ఇచ్చినట్లు అనిపించినా, అదే రాష్ట్ర రాజధానిపై వివాదానికి లీగల్ వాక్యూమ్ ఏర్పరచింది. 2014 నుంచి 2024 వరకు హైదరాబాద్ తాత్కాలిక రాజధానిగా సాగింది. ఇది అడ్మినిస్ట్రేటివ్ కంటిన్యూటీ కోసం అవసరమైంది. 2015లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించింది. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు సేకరించి, ప్రపంచ స్థాయి మెగా సిటీగా అభివృద్ధి చేయాలని ఆలోచన చేసింది. రాష్ట్రప్రభుత్వ ప్రణాళికలు, చంద్రబాబు ఇమేజ్పై నమ్మకంతో 33 వేల ఎకరాలు రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు. పెట్టుబడులు, ఉద్యోగాలు, అభివృద్ధి వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. 2019లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిపాలనా వికేంద్రీకరణ, సమాన అభివృద్ధి పేరుతో మూడు రాజధానుల ఆలోచన తీసుకొచ్చింది ? శాసన రాజధానిగా మాత్రమే అమరావతిని పరిమితం చేస్తూ, విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ కాపిటల్గా, కర్నూలు జ్యుడీషియల్ క్యాపిటల్గా ప్రతిపాదించింది. జగన్ ప్రభుత్వ నిర్ణయంపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నిరసనలూ, న్యాయపోరాటాలు జగన్ నిర్ణయం అమలవకుండా అడ్డుకున్నాయి. కానీ అమరావతి గ్రాండ్ ప్రాజెక్ట్ మాత్రం ఆగిపోయింది. ప్రపంచస్థాయి నగరంపై నమ్మకం సడలి ఇన్వెస్టర్లు వెనకడుగు వేసేలా చేసింది. తర్వాత మళ్లీ చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీయే రెండోసారి ప్రభుత్వం ఏర్పడి అమరావతి ప్రాజెక్టు మళ్లీ పట్టాలెక్కించే ప్రయత్నం ప్రారంభమైంది. కానీ ఈ 10 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాజధాని కేవలం అడ్మినిస్ట్రేటివ్ సమస్యే కాదు ? రాజకీయ, న్యాయపరమైన, సామాజిక సంఘర్షణగా మారింది. రైతులు, ఉద్యోగులు, పెట్టుబడిదారులు, రాజకీయ పార్టీలు అన్నీ ఈ అంశం చుట్టూ తిరుగుతున్నాయి. ప్రస్తుతం (2026 మార్చి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రీఆర్గనైజేషన్ యాక్ట్ సెక్షన్ 5ని సవరించాలని కేంద్రానికి తీర్మానం పంపింది. "ఆంధ్రప్రదేశ్కు కొత్త రాజధాని ఉండాలి" అనే వాక్యాన్ని "అమరావతి వద్ద ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పాటు చేయాలి " అని మార్చాలని ప్రతిపాదించింది. ఈ తీర్మానం కేంద్రానికి పంపుతారు. ఆ తర్వాత పార్లమెంట్ చట్టం సవరిస్తుంది. ఇది అమరావతికి చట్టపరమైన బ్యాకింగ్ ఇస్తుంది.

## ఎందుకు ఇప్పుడు?

అమరావతి ప్రాజెక్ట్ను పునరుద్ధరించడం, పెట్టుబడులు ఆకర్షించడం, అనిశ్చితి తొలగించడం, రైతులకు, ఉద్యోగులకు, బ్యూరోక్రసీకి స్పష్టమైన సంకేతం ఇవ్వడం కోసం. గతంలో పాలసీ మార్పులు జరిగాయి కాబట్టి ఇప్పుడు చట్టపరమైన భద్రత కావాలని ప్రభుత్వం భావిస్తోంది. రాజధాని ఏర్పాటును కేంద్ర చట్టమైన ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ 2014లో భాగం చేయడం ద్వారా భవిష్యత్లో రాష్ట్రం ఒంటరిగా రాజధానిని మార్చలేదు. పార్లమెంట్ సవరణ ద్వారా మాత్రమే మార్చాల్సి ఉంటుంది. దీనికి పార్లమెంటులో మెజారిటీ సభ్యుల ఆమోదం అవసరమౌతుంది. అంటే 2029 తర్వాత కొత్త ప్రభుత్వం రాజధాని మార్చాలనుకున్నా ఏకపక్ష అమలు కష్టతరం చేస్తుంది. భవిష్యత్ రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయంగా కేంద్రాన్ని ఒత్తిడి చేసి మళ్లీ సవరణ తీసుకురావచ్చు. కాబట్టి ఇది అమరావతిని "శాశ్వతం" చేయదు, కానీ మార్చడాన్ని రాజకీయంగా, న్యాయపరంగా క్లిష్టం చేస్తుంది. ఇది చట్టపరమైన స్థిరత్వం, పెట్టుబడిదారులకు నమ్మకం కల్పిస్తుంది. ఈ విషయంపై రెండు అభిప్రాయాలు ఉన్నాయి. ఒకటి రాజధాని నిర్ణయం రాష్ట్రం చేతుల్లో ఉండాలి, కేంద్రం చేతికి ఇవ్వడం సరికాదు. రెండోది ? రాజధాని విషయంలో దీర్ఘకాలిక స్థిరత్వం కావాలి. ప్రభుత్వాలు పదే పదే రాజధానిని మార్చడం వల్ల అభివృద్ధి ఆగిపోతుంది. కాబట్టి తాజా ప్రయత్నం తక్కువ ఫ్లెక్సిబిలిటీ ఇచ్చి ఎక్కువ స్థిరత్వం తీసుకొచ్చే ప్రయత్నంగా చెప్పుకోవచ్చు1966లో పంజాబ్ రీఆర్గనైజేషన్ యాక్ట్లో చండీగఢ్ను పంజాబ్, హర్యానా రెండింటికీ సంయుక్త రాజధానిగా చేశారు. అది కేంద్రపాలిత ప్రాంతంగా ఉంది. తర్వాత హర్యానా తన సొంత రాజధాని కట్టాలని ఆశించారు కానీ ఇప్పటి వరకు జరగలేదు. ఇతర రాష్ట్రాల్లో (ఛత్తీస్గఢ్, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్ వంటివి) రాజధానులు రాష్ట్రాలే నిర్ణయించుకున్నాయి. అమరావతి విషయంలో కేంద్ర చట్టంలో స్పష్టంగా పేరు పెట్టడం ట్రెండ్ సెట్టింగ్ కావచ్చు.

ఈ సవరణ రాష్ట్ర శాసన అధికారాలను పరిమితం చేస్తుందని కోర్టులో సవాలు చేయవచ్చు. ఇది న్యాయపరమైన వివాదంగా మారే అవకాశముంది. భవిష్యత్ ప్రభుత్వాలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించి వారూ కేంద్రంలో పరపతితో మళ్లీ మార్పులు కోరవచ్చు. ప్రాంతీయ అసమానతలు ఉన్నాయంటూ (రాయలసీమ, ఉత్తరాంధ్ర) మళ్లీ ఈ అంశాన్ని రాజకీయం చేయొచ్చు. ఫెడరల్ వ్యవస్థలో కేంద్రం జోక్యం పెరుగుతోందనే వాదనలు వస్తాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని సమస్య ఒక సాధారణ అడ్మినిస్ట్రేటివ్ విషయం కాదు. ఇది రాజకీయ ఆకాంక్షలు, రైతుల ఆశలు, ఆర్థిక అభివృద్ధి, ఫెడరల్ సంబంధాలు అన్నింటినీ ముడిపెట్టిన సంక్లిష్టమైన అంశం. విభజన చట్టం- 2014లోని ఓ సందిగ్ధాన్ని తొలగించే ప్రయత్నం చంద్రబాబు ప్రభుత్వం చేస్తోంది. భవిష్యత్తులో పాలసీ మార్పులను కష్టతరం చేస్తుంది. రాజధాని కేవలం ఒక నగరం కాదు ? అది రాష్ట్ర అభివృద్ధి, ఇన్వెస్టర్ల నమ్మకం, సమతుల్యత, స్థిరత్వానికి ముడిపడిన అంశం. దశాబ్దం పాటు అస్పష్టత తర్వాత ఆంధ్రప్రదేశ్ ఒక రాజకీయ నిర్ణయాన్ని చట్టపరమైన నిబద్ధతగా మార్చాలని ప్రయత్నం చేస్తోంది. ఇది విజయవంతమైతే రాష్ట్రానికి దీర్ఘకాలిక లాభం ఉంటుంది.

# జగన్ వైఖరి ఏంటీ



**విజయవాడ,** అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ చట్టబద్ధత కల్పించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైతే, వైసీపీ సభ్యులు హాజరుకాకపోవడాన్ని మంత్రి నారా లోకేశ్ తప్పుబట్టారు. కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఆ పార్టీకి రాజధానిపై ఎంత చిత్తశుద్ధి ఉందో ఈ వైఖరితోనే అర్థమవుతోందని విమర్శించారు. వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఏమిటో, ఆయన జ్ఞానం ఎంతో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. పాదయాత్ర ద్వారా చంద్రబాబు గారికి 'సినిమా చూపిస్తా' అని వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలను లోకేశ్ చమత్కరించారు. "గత ఎన్నికల్లో ప్రజలు జగన్కు చూపించిన బ్లాక్బస్టర్ సినిమా (11 సీట్లు) ఇంకా సరిపోలేదేమో.. ఆయన ఇప్పుడు చూపిస్తానంటున్న సినిమా 11 రోజులు కూడా ఆడదు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరోసారి 'తుగ్లక్' చర్యలను చూసేందుకు సిద్ధంగా లేరని, అమరావతి తీర్మానాన్ని రాష్ట్రమంతా హర్షిస్తోందని చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం ఈ రాత్రికి నేరుగా ఢిల్లీకి వెళుతుందని లోకేశ్ తెలిపారు. ఏప్రిల్ 1న కేంద్ర కేబినెట్ భేటీలో ఈ బిల్లుకు ఆమోదం లభించే అవకాశం ఉందని... ఏప్రిల్ 2న ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారని వెల్లడించారు. అసెంబ్లీకి రాకుండా తప్పించుకున్న వైసీపీ నేతలు, ఏప్రిల్ 2న పార్లమెంట్లో ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు అక్కడైనా తమ వైఖరిని స్పష్టం చేస్తారా? లేక అక్కడ కూడా ముఖం చాటేస్తారా? అని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమనుకునే వారికి పార్లమెంట్ వేదికగా సమాధానం లభిస్తుందని ఆయన అన్నారు. అమరావతి రాజధాని అంశంపై వైసీపీ అధినేత జగన్ తన వైఖరిని స్పష్టం చేయాలని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. "ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని మా నినాదం. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. అమరావతి పై మీ స్టాండ్ ఏంటి జె టర్న్ జగన్ గారూ?" అంటూ సోషల్ మీడియా వేదికగా ఆయన సవాల్ విసిరారు. రాజధానిపై తమ ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేస్తూనే, జగన్ ను లోకేశ్ సూటిగా ప్రశ్నించారు.

## తీర్మానం సరే...

# నిధుల సంగతేంటీ

రాజధాని అమరావతి చట్టబద్ధత కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షణీయమని పేర్కొంటూనే, నిధుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసంపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. భవిష్యత్తులో జగన్ వంటి నేతలు వచ్చినా రాజధానిని మార్చలేని విధంగా సెక్షన్ 5 సవరణ కోరడం మంచిదేనని, అయితే విభజన చట్టంలోని సెక్షన్ 94(3) ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ఎందుకు మౌనంగా ఉన్నారని ఆమె ప్రశ్నించారు. కేవలం గెజిట్తోనే అమరావతి నిర్మాణం పూర్తవుతుందా అని ఆమె ప్రశ్నించారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదేనని షర్మిల గుర్తు చేశారు. సెక్షన్ 94(3డి) కింద రాజధాని కోసం కేంద్రం ఎంత నిధులైనా ఇవ్వాల్సిందేననే నిబంధన ఉందని, ఈ హక్కును వదులుకుని కేవలం అప్పుల కోసం కేంద్రం ముందు ఎందుకు రాజీపడుతున్నారని విమర్శించారు. కేంద్రం విభజన చట్టానికి తూట్లు పొడుస్తుంటే, అసెంబ్లీ వేదికగా కేంద్రానికి వ్యతిరేకంగా నిధుల కోసం తీర్మానం ఎందుకు చేయడం లేదని ఆమె నిలదీశారు.

గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన 'చెంబుడు నీళ్లు, తట్టెడు మట్టి'తోనే రాజధానిని సరిపెట్టుకుందామా అని షర్మిల ఘాటుగా ప్రశ్నించారు. బీజేపీ ఇచ్చే అరకొర నిధులను గొప్ప ప్రసాదంగా భావించి సంతృప్తి చెందాలా అని ప్రశ్నిస్తూ.. అమరావతి నిర్మాణానికి అవసరమైన లక్ష కోట్ల రూపాయల భారాన్ని ప్రజల నెత్తిపై వేయడం ఎంతవరకు న్యాయమని అడిగారు. కేంద్రం ఇచ్చే ముష్టి నిధులతో కాకుండా, చట్టబద్ధంగా రావాల్సిన నిధులపై పోరాడాలని ఆమె హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన సంధిస్తున్న ఈ ప్రశ్నలపై కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ వేదికగా సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. కేవలం అప్పులు ఇప్పిస్తే చాలని రాజీపడకుండా, విభజన హామీల అమలు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆమె స్పష్టం చేశారు. రాజధాని విషయంలో కేవలం చట్టబద్ధత మాత్రమే సరిపోదని, దానికి అవసరమైన ఆర్థిక వనరులను కేంద్రం

# పేరంట్స్‌ను చూసుకోకపోతే జీతం కట్

**హైదరాబాద్,** కన్నవారిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యతను విస్మరిస్తున్న పిల్లలకు బుద్ధి చెప్పేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లును రూపొందిస్తోంది. తల్లిదండ్రుల పోషణను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల వేతనాల నుంచి నేరుగా కోత విధించి, ఆ మొత్తాన్ని తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేయడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. బాధ్యతను మరిచిన వారికి ఆర్థికంగా కఠిన శిక్ష విధించడం ద్వారా కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ చట్టం ప్రకారం, తమ పిల్లలు తమను పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు అధికారులకు ఫిర్యాదు చేస్తే, విచారణ అనంతరం సదరు ఉద్యోగి వేతనం నుంచి 15 శాతం గరిష్టంగా రూ. 10,00 కోత విధిస్తారు. ఈ మొత్తాన్ని ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేలా యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల వృద్ధులు కోర్టులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ ఒకే తల్లిదండ్రులకు ఇద్దరు ముగ్గురు సంతానం ఉండి, వారంతా ఉద్యోగులైతే.. ఆ కోత మొత్తాన్ని అందరి జీతాల నుంచి సమానంగా వసూలు చేస్తారు. తల్లిదండ్రులకు కనీస అవసరాలైన ఆహారం, వస్త్రాలు, నివాసం కల్పించకపోవడం లేదా అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భరించకపోవడాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యంగా పరిగణిస్తుంది. వేధింపులకు గురిచేసినా, ఒంటరిగా వదిలేసినా ఈ చట్టం కింద చర్యలు ఉంటాయి. అయితే, తల్లిదండ్రులకు సొంతంగా పెన్షన్, అద్దెలు లేదా ఇతర స్థిరమైన ఆదాయ మార్గాలు ఉంటే ఈ నిబంధనలు వర్తించవు. కేవలం పూర్తిస్థాయిలో పిల్లలపై ఆధారపడి ఉండి, నిరాదరణకు గురయ్యే వృద్ధులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ఈ బిల్లులోని మరో విశేషం ఏమిటంటే, ఇది కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే పరిమితం కాదు. ప్రైవేటు రంగంలో పనిచేసేవారు, ఐటీ ఉద్యోగులు, చివరికి ప్రజాప్రతినిధులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సాధారణంగా ప్రభుత్వ నిబంధనలు కేవలం ప్రభుత్వ రంగంపైనే ప్రభావం చూపుతాయి, కానీ తెలంగాణ సర్కార్ సామాజిక బాధ్యత దృష్ట్యా అన్ని వర్గాల వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పించాలని ఈ విస్తృత నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో, ముఖ్యంగా పట్టణీకరణ పెరిగాక వృద్ధ తల్లిదండ్రులను భారంగా భావించే ధోరణి పెరుగుతోంది. గతంలో అస్సాం వంటి రాష్ట్రాల్లో ఇలాంటి చట్టం ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం దీనిని మరింత పటిష్టంగా అమలు చేయాలని నిర్ణయించింది. కన్నవారి త్యాగాలను మర్చిపోయి వారిని వదిలేస్తున్న వారికి ఇది ఒక గట్టి హెచ్చరిక. ఈ చట్టం కేవలం శిక్షగా మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరిలో సామాజిక మరియు నైతిక బాధ్యతను పెంచే ఒక విప్లవాత్మక అడుగుగా నిలవనుంది

### ఒంటరిగా ఉన్న ప్రియుడు

# భార్య దగ్గరకు వెళ్లి..

**తిరుపతి,** చిత్తూరు జిల్లాలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ప్రియుడి భార్యపై ప్రియురాలు దాడికి పాల్పడింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని భావించిన యువతి.. ఏకంగా ప్రియుడి భార్యపై దాడికి పాల్పడటం కలకలం రేపింది. ఈ ఘటన చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం బోయపల్లి గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. తవణంపల్లి మండలం బోయపల్లి గ్రామానికి చెందిన దిలీప్, రోజా దంపతులు నివసిస్తున్నారు.

అయితే.. అదే గ్రామానికి చెందిన భాను అనే మహిళతో దిలీప్ కు పరిచయం ఏర్పడి.. వివాహేతర సంబంధానికి దారితీసింది. గత ఐదేళ్లుగా రోజా భర్త దిలీప్, భాను మధ్య వివాహేత సంబంధం కొనసాగుతోంది.. అయితే.. భాను ? దిలీప్ మధ్య ఉన్న రిలేషన్షిప్ ను గుర్తించిన రోజా.. భర్తను నిలదీసింది. ఇదూ విషయంపై ఇద్దరి మధ్య గొడవలు కొనసాగుతున్నాయి.. అయితే.. కుటుంబంలో గొడవలు, మనస్పర్ధలతో ప్రియురాలు భానును కొద్ది రోజులుగా దిలీప్ దూరం పెట్టాడు. దీంతో ప్రియుడు తనకు కాకుండా పోతాడని భావించిన భాను రోజాపై కక్ష్య పెంచుకుంది. రోజా ఇంట్లో ఒక్కతే ఉన్నట్లు గుర్తించిన భాను స్కెచ్ వేసింది. రోజాను అంతమొందించాలని ప్లాన్ చేసింది. ఇంట్లో నిద్రిస్తున్న రోజాపై స్నేహితురాలు తులసితో కలిసి దాడి చేసింది. రోజా నోటిలో గుడ్డ కుక్కి బండరాయితో తలపై మోదీ భాను హతమార్చే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో.. ఇంట్లో నుంచి రోజా అరుపులు, కేకలు విన్న స్థానికులు అప్రమత్తమయ్యారు. వారు వచ్చే లోపు.. భాను, తులసి అక్కడినుంచి పరారయ్యారు.. తీవ్రగాయాలైన రోజాను స్థానికులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమించడంతో వేలూరు సీఎంసీకి తరలించారు బంధువులు..ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. భాను, తులసి పై కేసు నమోదు చేసి.. వారిని అరెస్టు చేశారు. కాగా.. రోజాపై దాడి చేసిన భాను, తులసిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జీజీహెచ్‌లో ఖైదీ పరారీ

**గుంటూరు** గుంటూరు జీజీహెచ్ (ఉఉఱ)లో రిమాండ్ ఖైదీ పరారీ అయిన ఘటన కలకలం రేపింది. చేబ్రోలు ప్రాంతంలో నమోదైన హత్య కేసులో నిందితుడు నాగుల్ మీరా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. అతడిని వైద్య పరీక్షల కోసం గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (ఉఉఱ) కు జైలు పోలీసులు తీసుకువచ్చారు. ఈ సమయంలో పోలీసుల కళ్లుచెదరగొట్టి ఖైదీ అక్కడి నుంచి పారిపోయాడు. ఆసుపత్రి పరిసరాల్లో వెతికినా అతను కనిపించలేదు. దీంతో గుంటూరు కొత్తపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు గాలింపు చేపట్టారు.

# డంపింగ్ యార్డ్‌గా మారిన బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్

## - క్లీనింగ్ చేసేవరకు ధర్నా కొనసాగుతుంది - ఎంపి ఈటల



**హైదరాబాద్** బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ ను డంప్ యార్డ్ చేశారు. క్లీన్ చేసేవరకు ఇక్కడే కూర్చుంటాం. బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ ఇక్కడ ఉండబట్టి 24 ఏళ్ళు అవుతుంది. ఇక్కడికి రోజు పదివేల మంది కస్టమర్లు వచ్చి పోతుంటారు. సంవత్సరానికి 14 నుండి15 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే మార్కెట్ ఇది. గత తొమ్మిది నెలలుగా చెత్తను తీసుకువెళ్లే కాంట్రాక్టర్లు, టాయిలెట్స్ కడిగే కార్మికులకు డబ్బులు రాకపోవడం వల్ల వందల లారీల చెత్త పేరుకుపోయిందని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం అయన బోయిన్ పల్లి మార్కెట్ దగ్గర నిరసనకు దిగారు. ఎంపి మాట్లాడుతూ . ఆ మురిగిపోయిన కూరగాయల నుంచి వచ్చే దుర్గంధపూరితమైన నీళ్లు కాళ్ళ కిందకు వచ్చి పుండు పడిపోతున్నాయి. ఈ దుర్గంధపూరితమైన వాసన వల్ల కస్టమర్లు రావడం లేదు. మార్కెట్లో బిజినెస్ అంతా తగ్గిపోతుంది. మంత్రికి చెప్పినా, కమిషనర్ కి చెప్పినా ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఇది కూరగాయల మార్కెట్ లాగా లేదు డంప్ యార్డ్ లాగా ఉంది. ప్రతినిత్యం రోగాలకు నిలయంగా ఉంది. మహిళ టాయిలెట్ కు వెళ్లాలంటే ఇంకో మహిళ కాపలా కాయాల్సి వస్తుంది. టాయిలెట్స్ కు నీళ్లు లేవు, డోర్లు లేవు అని మహిళలు చెబుతున్నారు. ఎంతో ఆరోగ్యపరంగా ఉండే ఈ మార్కెట్ యార్డ్ రోగాల నిలయంగా మారింది. ఇక్కడ కట్టిన వాటర్ ట్యాంక్ లో నీళ్లు లేవు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు, చెత్తను మోసేవారు లేరు. ఈ రోజు నేను వస్తున్నానని తెలిసి బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు తప్ప శాశ్వత పరిష్కారం దొరకలేదు. నేనిక్కడికి గంట రెండు గంటలు ధర్నా చేయడానికి రాలేదు.ఇక్కడ ఉన్న చెత్తంతా కూడా తీసేయాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీన్ చేయించాలి.శాశ్వతంగా అండర్ గ్రౌండ్ వ్యవస్థ పని చేసేంతవరకు, మంచినీళ్ల వ్యవస్థ మెరుగుపరిచే వరకు, కుళ్లిపోయిన కూరగాయలతో బయోగ్యాస్ తయారు చేసే ప్లాంట్ పునరుద్ధించే వరకు, చెత్త కాంట్రాక్టర్లు డబ్బులు ఇచ్చి క్లీన్ చేసేంతవరకు, ఆరోగ్యవంతమైన మార్కెట్ ని చేసేంతవరకు నా ధర్నా కొనసాగుతుంది. ఈ సమస్య మొత్తం పరిష్కారం అయ్యేంతవరకు ఇక్కడే ఉంటానని అన్నారు.సమస్య పరిష్కరించే వెళ్తాను. అవసరమైతే మార్కెట్ యార్డ్ ను రెండు రోజులు బంద్ పెట్టైన మొత్తం శుభ్రం చేయాలని కోరుతున్నాను. మహిళలు మాట్లాడే మాటలు ప్రభుత్వం వింటే సిగ్గుతో తలదించుకోవాలి. ఫ్యూచర్ సిటీ, మూసి ప్రక్షాళన, లక్ష కోట్లు పెట్టి హైదరాబాదును సుందరీకరంగా చేస్తానన్న మిస్టర్ రేవంత్ రెడ్డి, ఈ మార్కెట్ యార్డ్ ను సాఫ్ చేసే కాంట్రాక్టర్లకు, టాయిలెట్స్ కడిగే కాంట్రాక్టర్లకు, చెత్తను తీసే కాంట్రాక్టర్లకు నెలకు ఏడు లక్షల ఇవ్వలేక తొమ్మిది నెలలు అవుతుంది ఇంతకంటే సిగ్గుమాలిన తనం ఏమీ లేదు.కాంట్రాక్టర్ వెళితే 10 శాతం ఇస్తేనే సంతకం పెడతా అని చెబుతున్నారంటే నీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. మీ సంపాదన...ఆ సంపాదనతో ఢిల్లీకి పంపించే ఆలోచన, అధికారం మీద ఉన్న ధ్యాస, బోయిన్పల్లి మార్కెట్ పైన లేదు అంటే సిగ్గుతో తలదించుకోవాలి. మీకు ఒక కళంకం ఇది. ఇంత ఆర్తనాదాలు, శాపనార్థాలతో, తిట్లతో, దుర్మార్గలతో మంత్రిగా కొనసాగడం కంటే రాజీనామా చేసి మాకు చేతకాదు అని చెప్పుకోవడం మంచిదని అన్నారు. నేనిక్కడ ధర్నా చేస్తున్న. మీ కమిషనర్ను పంపిస్తావా, సెక్రెటరీ పంపిస్తావా...వెంటనే పంపించాలి. ఈ సమస్య పరిష్కారం చేయాలి లేకపోతే వేలాది మంది కార్మికులతో ఈ ధర్నా కొనసాగుతాదని హెచ్చరించారు.

## రాష్ట్రవ్యాప్తంగా బస్సుల తనిఖీలు

### - మంత్రి మండిపల్లి రాంప్రసాద్

**అమరావతి** రోడ్డు ప్రమాదాల నివారణకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నాము. - రాష్ట్రవ్యాప్తంగా 1036 బస్సుల తనిఖీలు చేపట్టామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ సరైన పత్రాలు లేని 236 బస్సులపై కేసులు నమోదు, జరిమానాలు విధించాం. రాష్ట్ర వ్యాప్తంగా టోల్ప్లాజాలు, చెక్పోస్టుల్లో కలిపి 16 పాయింట్లలో తనిఖీలు. ఇకనుండి విధిగా ప్రత్యేక డ్రైవ్లు నిర్వహిస్తాము. - భద్రతా నియమాల ఉల్లంఘనలపై కఠిన చర్యలు ఉంటాయి. ప్రయాణికుల భద్రతే ప్రభుత్వ ప్రాధాన్యం అందరూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

## లారీ, బస్సు ఢీ..ప్రయాణికులకు గాయాలు


**ఖమ్మం** జిల్లా వైరా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో భద్రాచలం నుంచి ఖమ్మం వెళుతున్న భద్రాచలం డిపో ఎక్స్ ప్రెస్ బస్సు ముందు వెళ్తున్న కంటైనర్ లారీ బ్రేక్ వేయడంతో ఒక్కసారిగా బస్సు ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న 25 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బస్సులో మొత్తం 40 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు సెకండ్లలో బస్సు లారీని ఢీకొట్టడంతో ప్రయాణికులు భయానికి గురయ్యారు. బస్సు ప్రమాదాన్ని చూసిన ప్రయాణికులు మరియు గాయాలైన మహిళలు రోధిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయాలైన ప్రయాణికులను పక్కనే ఉన్న ప్రైవేట్ హాస్పిటల్లో కొంతమందిని 108 ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి మరి కొంతమందిని తరలించారు. ఈ ప్రమాదం వల్ల ఏర్పడిన ట్రాఫిక్ ను పోలీస్ సిబ్బంది క్లియర్ చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న వైరా ఏసిపి సాదుల సారంగపాణి ట్రైనీ ఎస్ఐ పవన్ కుమార్ ను బస్సు ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## బుద్ధవనాన్ని సందర్శించిన బైద్ధ ప్రతినిధులు

**నల్గొండ** ప్రమాణాలతో నిర్మించిన బుద్ధవనాన్ని 22 దేశాల బౌద్ధ ప్రతినిధులు సందర్శించారు. ప్రపంచ శాంతి లక్ష్యంగా నిర్వహించిన అంతర్జాతీయ బౌద్ధ సదస్సు2026లో పాల్గొన్న ప్రతినిధులు ఈ పర్యటనలో భాగమయ్యారు. ఇప్పటికే వివిధ దేశాల నుంచి వచ్చిన సుమారు 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు. బుద్ధ చరితవనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం సమావేశ మందిరంలో కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మహాస్తూపం ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. బౌద్ధ ధర్మ సందేశాలను పంచుకుంటూ ప్రపంచ శాంతి, సహజీవనంపై చర్చించారు.తదుపరి తెలంగాణ టూరిజం లాంచిలో నాగార్జునకొండకు వెళ్లి అక్కడి చారిత్రక, బౌద్ధ వారసత్వ ప్రదేశాలను పరిశీలించారు. ఈ పర్యటనతో బుద్ధవనం అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యం పొందింది.

## నగరంలో చెడ్డి గ్యాంగ్ హల్చల్.

### - చెడ్డి గ్యాంగ్ చోరీ ప్రయత్నం విఫలం.




తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రఘునాథ రిసార్ట్స్ సమీపంలో ఉన్న ఓ ఇంటి లోకి చెడ్డి గ్యాంగ్ దూరింది. అప్రమత్తమైన కుటుంబ యజమానితో చెడ్డి గ్యాంగ్ దొంగలు పరారయింది. బాధితుడు సునంద కుమార్ రెడ్డి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసారు. చెడ్డి గ్యాంగ్ పర్యటించిన ప్రాంతాలలోని సీసీ కెమెరాలు దృశ్యాలు రికార్డ్ అయ్యాయి.

## తుంగభద్ర నదిలో నలుగురు మృతి

### - బంధవులుకు మృతదేహాల అప్పగింత



**కర్నూలు** తుంగభద్ర నదిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి మృతదేహాలను పోలీస్ శాఖ సహాయంతో మంత్రాలయం అధికారులు కుటుంబ సభ్యులకు అప్పజెప్యపారు. రాయచూరు జిల్లా మాన్వి తాలూకా కురిడి గ్రామానికి చెందిన వారు నిన్న కోసిగి మండలం కందుకూరు గ్రామంలో జరిగిన వివాహానికి హాజరుకావడానికి బంధువులుగా వచ్చారు. × మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో కందుకూరు ? అగసనూరు గ్రామాల మధ్య ఉన్న తుంగభద్ర నది సమీపానికి స్నానం చేయడానికి వెళ్లిన సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. స్నానం చేస్తుండగా లోతైన నీటిలోకి వెళ్లిన నలుగురు వ్యక్తులు ? సుమారు 35, 25 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు మహిళలు మరియు 18, 19 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు యువకులు ? ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. అక్కడున్న స్థానికులు చేపల వల సహాయంతో గాలించి వారిని బయటకు తీసే సరికి అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.

## ఆప్టికల్ షాపులో అగ్ని ప్రమాదం

**సికింద్రాబాద్..** బోయిన్ పల్లి సెంటర్ పాయింట్ వద్ద ఓ కళ్లజోళ్ల దుకాణంలోఅగ్ని ప్రమాదం సంభవించింది. స్పెక్ట్స్ వేర్ అనే కళ్లజోళ్లు విక్రయించే దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా అగ్నిప్రమాదం సంభవించింది. దుకాణంలో పూర్తిగా దట్టంగా పొగలు అమ్ముకొని పెద్ద ఎత్తున ఆవవరించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో ఘటనస్థలిలో పొగలను మంటలను అదుపులోకి తీసుకోవచ్చారు. ఈ ప్రమాదంలో పూర్తిగా అద్దాలు ధ్వంసం అయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసారు.

## పోలవరం జిల్లా తొలి కలెక్టర్‌గా కె. దినేష్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**రంపచోడవరం** పోలవరం జిల్లా తొలి కలెక్రట్ గా దినేష్ కుమార్ శనివారం నాడు పి.ఎం.ఆర్.సి కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్లో అధికారిక బాధ్యతల స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజలే ప్రథమం (ఖవనీజూశ్రీవ ఈతితీబబి)" విధానంతో పరిపాలనకు కట్టుబాటు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకాల మేరకు సేవలు అందిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో సవాళ్లతో పాటు అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నట్లు వ్యాఖ్యనించారు. - అన్ని శాఖల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికేయులతో కలిసి పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వ్యక్తిగత బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేసారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే పారదర్శక పరిపాలనకు హామీ ఇచ్చారు.

## మోహన్ బాబు యూనివర్సిటీ ఫీజు వసూళ్లపై దుమారం

### - మండిపడుతున్న తల్లిదండ్రులు, పలు పార్టీలు

**తిరుపతి** "రాష్ట్రంలో ఉన్నత విద్యా సంస్థల్లో అక్రమాలపై ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా మోహన్ బాబు యూనివర్సిటీపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మేనేజ్మెంట్ కోటా పేరుతో లక్షల రూపాయల ఫీజులు తీసుకుంటున్నారని, సాధారణంగా ఉండాల్సిన ఫీజుల కంటే ఎక్కువగా డిమాండ్ చేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.కొన్ని కోర్సుల విషయంలో అదనంగా రూ.17,000 నుంచి రూ.20,000 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. హాస్టల్, ట్రైనింగ్, ఇతర సర్వీసుల పేరుతో కూడా అదనపు భారం మోపుతున్నారనే విమర్శలు ఉన్నాయి.ఇక తల్లిదండ్రులు యూనివర్సిటీ వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అడ్మిషన్ ప్రక్రియలో పారదర్శకత లేదని, ఫీజుల విషయంలో స్పష్టత ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఈ అంశంపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు."

## గోదాముల నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలింపు




**హైదరాబాద్** రేషన్ కార్డులు ఉన్నవారికి శుభవార్త. ఏప్రిల్, మే, జూన్ నెలల కోటా రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇప్పటికే గోదాముల నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి 18 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం ఎఫ్‌సీఐ వద్ద భారీగా బియ్యం నిల్వలు ఉండటంతో కొత్తగా వచ్చే ధాన్యానికి చోటు లేకుండా పోయింది. వాటిని ఖాళీ చేసేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఆర్టీసీ క్రాస్ రోడ్డు దగ్గర తీవ్ర ఉద్రిక్తత

**హైదరాబాద్** శనివారం నాడు ఆర్టీసీ క్రాస్ రోడ్డు దగ్గర తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన 18 వేల కనీస వేతనం కోసం ఆశా వర్కర్ల అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో ఉద్రిక్తత నెలకొంది. ఆశా వర్కర్లను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసారు. పోలీసుల తోపులాటలో పలువురు ఆశా వర్కర్లకు గాయాలు అయ్యాయి.శనివారం నాడు చలో హైదరాబాద్కు ఆశా వర్కర్లు పిలుపినిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లను అరెస్ట్ చేసారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18,000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అశా వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ వద్దకు వచ్చిన ఆశా వర్కర్లను సైతం అరెస్ట్ చేసారు.

## సరస్వతీ పుత్రులు పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు

### - జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ




**కర్నూలు** , సరస్వతీ పుత్రులు పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు అని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ ఆయన జన్మదిన సందర్భంగా పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పుట్టపర్తి నారాయణాచార్యుల జన్మదిన వేడుకలలో జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ...పుట్టపర్తి నారాయణాచార్యులు కవిగా, పండితునిగా, అవధానిగా, విమర్శకునిగా, వ్యాఖ్యాతగా, వక్తగా, అనువాదకునిగా, వాగ్గేయకారునిగా అనేక సాహిత్య ప్రక్రియలలో గొప్ప పాత్ర పోషించారు. తెలుగు సాహితీ జగత్తులో ఒక తారాజువ్వలాంటివారు. తెలుగు సాహిత్యం గర్వించదగ్గ మహోన్నత సాహితీ శిఖరం పుట్టపర్తి నారాయణాచార్యులు. అందుకే వారు వ్రాసిన రచన " శివతాండవం " లో పదాలు శివతాండవంలా ఉంటాయని , భావం శివుని సుందర లాస్యంగా ఉంటుందని ఆ కాలంలో అందరూ కొనియాడారని తెలిపారు.హృషికేశ్ లో నారాయణ ఆచార్యులను స్వామి శివానంద సరస్వతి ×"సరస్వతీ పుత్ర"× అనే బిరుదును ప్రసాదించారు. భారత ప్రభుత్వం వీరిని "పద్మశ్రీ" బిరుదుతో సత్కరించి గౌరవించింది. ఎన్నో విశ్వవిద్యాలయాలు వీరిని గౌరవ డాక్టరేట్ తో సత్కరించాయి అని డిఆర్ఓ తెలియజేశారు. ఈ సందర్భంగా సీఈవో సెట్ కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూపుట్టపర్తి నారాయణాచార్యులు 1914 మార్చి 28 వ తేదీ నాడు అనంతపురం వద్ద గల చియ్యేడు అనే గ్రామంలో జన్మించారు అని చిన్న తనంలోనే రామాయణ, భాగవత, భారత ఇతిహాసాలను ఆకళింపు చేసుకున్నారు , సంగీతం, భరత నాట్యం నేర్చుకొని నాటకాలలో స్త్రీ పాత్రలు పోషించారు అని అన్నారు.12 సంవత్సరాల వయస్సు లోనే ×"పెనుగొండ లక్ష్మి"× అనే పద్య కావ్యం రచించారు.15 భాషలను నేర్చుకోవడమే కాకుండా వాటన్నింటిలో పాండిత్యాన్ని పొందారు , బహుభాషా కోవిదుడు, సరస్వతీ పుత్రుడు పుట్టపర్తి నారాయణాచార్యులు. వారు వ్రాసిన "శివ తాండవం" ప్రాఖ్యాతి గాంచింది అని తెలిపారు.

## కాలేజీల వద్ద గంజాయి విక్రయించే ఇద్దరు అరెస్ట్

**తిరుపతి** తిరుపతిలో కాలేజీలు వద్ద గంజాయి విక్రయించే ఇద్దరిని అరెస్ట్ చేశారు పోలీసులు. యువతను ప్రధానంగా టార్గెట్ చేసుకుని కాలేజీల పరిసర ప్రాంతాల్లో గంజాయిని విక్రయిస్తున్న సాయి ప్రసాద్, గౌరీ శంకర్ అనే ఇద్దరిని ఆవిరాల క్రాస్ వద్దనున్న ఎంకే నాయుడు కాలనీలో అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా నుంచి కిలోలుగా తెచ్చి ఇక్కడ 10 గ్రాములు 500 చొప్పున వికరిస్తున్నారు. ప్రధానంగా యూత్ ను టార్గెట్ చేసుకుని గంజాయి విక్రయిస్తున్న వీరిని ప్రత్యేకంగా ఉంచి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వి.ఎస్.ఎస్. ఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.



గోదావరిఖని మల్లికార్జున్ ప్రాంతానికి చెందిన మెకానిక్ జాఫర్ గత ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తన కాలు విరిగిపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న జాఫర్ కుటుంబానికి వెలుగు సామాజిక స్వచ్ఛ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ లు గడవేన సునీత,డా, సదానందం సహకారంతో నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ హాజరై మాట్లాడారు. సమస్య ఎక్కడ ఉంటుందో తమ వెలుగు సంస్థ తమ వంతు గా సహాయం అందిస్తూ రావడం జరుగుతుందని సురభి శ్రీధర్ తెలిపారు. గోదావరిఖని మల్లికార్జున్ నగర్ చెందిన టూ వీలర్ మెకానిక్ జాఫర్ 20 సంవత్సరాలుగా మెకానిక్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ రావడం జరిగింది అని. గత ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తన కాలుకు విరిగిపోయి నడవలేని పరిస్థితిలో ఉండి మంచానికే అంకితం కావడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని. వైద్య ఖర్చులకోసం డబ్బులు పెట్టుకునే స్తోమత లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని తెలుసుకొని జాఫర్ కుటుంబానికి తమ వంతు సహాయంగా తమ సంస్థ ఆర్గనైజర్ ల సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే జాఫర్ వైద్య ఖర్చులకోసం సహాయ సహకారాలు అందించాలని సురభి శ్రీధర్ కోరారు. కార్యక్రమంలో సామాజిక సేవకురాలు ఉరకొండ రజిత, జాఫర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనఖీ చేసిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మి ప్రసన్నను పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం 200 మంది రెగ్యులర్ విద్యార్థులు, 3 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, శనివారం నిర్వహించిన గణితం పరీక్షకు మొత్తం 203 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. అలాగే, పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిభిరాన్ని పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న మందులు, చికిత్సలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అస్వస్థత కలిగితే వెంటనే వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అత్యవసర మందులతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగరాజు, డిపార్ట్మెంటల్ అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెక్కపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులచే విత్తన బంతుల తయారీ



వేములవాడ అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెక్కపల్లి లో విద్యార్థులచే విత్తన బంతులను తయారు చేయించడంతో పాటు డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.అడవులను సంరక్షించడంలో భాగంగా ఈ విత్తన బంతులు (సీడ్ బాల్స్) ఎంతగానో ఉపయోగపడతాయి,అంతేకాకుండా విద్యార్థులకు విత్తన బంతులు తయారు చేయడం పై అవగాహనతో పాటు,పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చని చెట్లను విస్తరించడంలో ఇట్టి విత్తన బంతుల యొక్క ప్రాధాన్యత విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో 70 మంది విద్యార్థులు 1000కి పైగా విత్తన బంతులను తయారు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకిని కిషన్ సీడ్ బాల్స్ అడవులను పెంపొందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయని తెలియజేస్తూ,ఇట్టి విత్తనబంతులను తయారుచేసిన విద్యార్థిని,విద్యార్థులను,నేషనల్ గ్రీన్ కోర్ గైడ్ టీచర్ దూస సంతోష్ అభినందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ నిర్మూలిద్దం యువతను కాపాడుకుందాం

వికారాబాద్ జిల్లా ఈరోజు నుండి ఐపీఎల్ ప్రారంభం కాబోతుంది కాబట్టి ఎంతో మంది యువకులు దీనికోసం ఎదురు చూస్తూ ఉంటారు ఐపీఎల్ ని కేవలం ఆటగా మాత్రమే చూసి ఎంజాయ్ చేయాలి అలా కాకుండా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమమైన మార్గాలు వెతుకుతూ బెట్టింగ్ పాల్పడి, డబ్బులు కోల్పోయాక నేరాల వైపు చూస్తున్నట్టు తెలుస్తుంది. చిన్నగా ప్రారంభమైన ఈ బెట్టింగ్ పెద్ద మొత్తంగా మారి బెట్టింగ్ లో డబ్బులు కోల్పోయాక కుటుంబంలో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడికి గురై సూసైడ్ చేసుకునే దాకా వెళుతుంది కాబట్టి తల్లిదండ్రులు ముఖ్యంగా మీ పిల్లలు ఆన్లైన్లో క్రికెట్ చూస్తున్న,బెట్టింగ్ యాప్స్ డౌన్లోడ్ చేసుకున్న మీరు గమనిస్తూ ఉండాలి ఎవరైనా బెట్టింగ్ పాల్పడి నట్టు మీకు సమాచారం ఉంటే దయచేసి 8712670030 కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే వాళ్లపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం కోసం మేము రెడీగా ఉన్నామని వికారాబాద్ సీఐ రఘు కుమార్ తెలిపారు.

# రాజన్న ఆలయం వద్ద 150 మంది అన్నార్తులకు భక్తులకు స్వీట్లతో పాటు అన్నదాన కార్యక్రమం

### దాతల సహకారంతో 1803 రోజులుగా అన్నార్తులకు అన్నదానం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్





వేములవాడ: ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో 1803 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది భక్తులకు అన్నార్తులకు దాతలు అందించిన సహకారంతో అన్నదాన కార్యక్రమంతో పాటు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నదాతలుగా కొడిమ్యాల వెంకట రాములు లత దంపతుల 50వ.పెళ్లిరోజు సందర్భంగా వడ్లకొండ శ్రవణ్ మరియు కుటుంబ సభ్యులు,మనుమని పుట్టినరోజు సందర్భంగా కె.ఆర్. ఉదయశ్రీ రెడ్డి,పెళ్లిరోజు సందర్భంగా హన్మకొండ జిల్లా శాయంపేట వాస్తవ్యులు పిండి ప్రవీణ్ కుమార్ సాయికీర్తి దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వర రావు, స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత ,కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్చంద్ర దంప తులు,శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష,సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టినరోజు పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గొంగళ్ల రవికుమార్, వొద్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్ పసుల, శ్రీధర్ సగ్గు రాహుల్, మధు కవిత, మధు ప్రత్యుష, చిన్నారి ప్రతాప వేదజ్ఞ, నల్లగొండ రాజు, రేణుక, వడ్లకొండ శ్రవణ్, గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థినుల సాధికారతకు ఆత్మరక్షణ శిక్షణ ఒక గొప్ప వేదిక

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు ఆపద సమయాల్లో ధైర్యంగా తలపడేలా, వారి రక్షణకు వారే పూనుకునేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'ఆత్మరక్షణ శిక్షణ' కార్యక్రమం విజయవంతంగా పూర్తికావడం పట్ల జిల్లా కలెక్టర్ రాజర్షి షా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎదురయ్యే అవాంఛనీయ సంఘటనలను ఎదుర్కోవడానికి బాలికలకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం అత్యవసరమని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 130కి పైగా జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్, ఆశ్రమ పాఠశాలల్లో సుమారు మూడు నెలల పాటు ఈ శిక్షణను సమర్థవంతంగా నిర్వహించామని ఆయన తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ పి.ఎం. శ్రీ పథకం కింద ఎంపికైన 24 పాఠశాలల్లో అత్యధికంగా 72 సెషన్ల పాటు, ఇతర ఉన్నత పాఠశాలల్లో 33 సెషన్ల పాటు నిపుణులైన శిక్షకుల ద్వారా మెళకువలను నేర్పించినట్లు వివరించారు.విద్యార్థినులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, 'ధైర్యే సాహసే లక్ష్మి' అన్న నినాదంతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ శిక్షణ ద్వారా బాలికలు ఆకస్మిక దాడుల నుండి తమను తాము కాపాడుకోవడమే కాకుండా, పరిసరాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండే అవగాహనను పొందారని ఆయన అన్నారు. విద్యార్థినుల నుంచి వచ్చిన విశేష స్పందనను చూస్తుంటే, భవిష్యత్తులో వారు ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే శక్తిని సాధించారని నమ్మకం కలుగుతోందని, బాలికల సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం దోహదపడతాయని కలెక్టర్ ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

## జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు



నిర్మల్ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు స్థానిక ఎన్.టీ.ఆర్ మినీ స్టేడియంలో శనివారం నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ మండలాల నుండి సుమారు 60 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రీడా ప్రతిభను గుర్తించి, ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీ.వై.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, పీడీ రమణారావ్, పీఈటీ భోజన్న, పీడీలు లక్ష్మణ్, సత్తయ్య, ఎం. సత్యనారాయణ, కె. శ్రీనివాస్, ఆర్. వెన్నెల, శారదా, సంజు రాథోడ్, కవిత, వంశీధర్, నచ్చేందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వేదికపై మరోసారి విరాజిల్లిన నిర్మల్ జిల్లా ఖ్యాతి.

### జిల్లాకు రెండు ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డులు.

### ఢిల్లీ వేదికగా స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు.




నిర్మల్ జాతీయ వేదికపై మరోసారి నిర్మల్ జిల్లా ఖ్యాతి ప్రజరిల్లింది. జిల్లాకు రెండు ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డులు ద దక్కాయి. వివిధ జిల్లా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు గాను స్కాచ్ అవార్డ్ లు నిర్మల్ జిల్లా సొంతం చేసుకుంది. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ అవార్డులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సంబంధిత శాఖలతో కలిసి స్వీకరించారు. నిర్మల్ జిల్లాకే తలమాణికమైన కొయ్య బొమ్మల పరిరక్షణ, చారిత్రాత్మక వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో.. కొయ్య బొమ్మల తయారీకి ఉపయోగించే పొనికి కర్రల పెంపకం కోసం ఏర్పాటు చేసిన పొనికి వనానికి గాను లభించిన జాతీయస్థాయి స్కాచ్ అవార్డును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మితో కలిసి స్వీకరించారు. జిల్లాలో అమ్మరక్షిత అనే వినూత్న కార్యక్రమం ద్వారా మాతృత్వ మరణాలు తగ్గించినందుకు లభించిన మరో స్కాచ్ అవార్డును వైద్యరోగ్య శాఖ అధికారి రాజేందర్ తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. అవార్డు స్వీకరణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మరోసారి జిల్లాకు జాతీయ వేదికలో అవార్డు రావడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. అధికారుల ఉత్తమ పనితీరుతో ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి, అవార్డు సాధనలో కృషి చేసిన అధికారులు అందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి చేయండి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్




నిర్మల్ యాసంగి వరి ధాన్యం కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో యాసంగి (రబీ) వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నిర్ణీత సమయానికి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి సంబంధించి తగిన ఏర్పాట్లను తక్షణమే పూర్తిచేయాలని పేర్కొన్నారు. ధాన్యాన్ని అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద టెంటు, త్రాగునీరు, తదితర వసతులు కల్పించాలని వివరించారు. ఎక్కడ కూడా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. తగినన్ని ధాన్యపు సంచులు, తూకపు, తేమ యంత్రాలు, టార్పాలిన్లు తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సరఫరాల శాఖ అధికారి రాజేందర్, పౌరసరఫరాల మేనేజరు సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్షరగళం

ఆదివారం, మార్చి 29, 2026

## ఆ చిత్రాల రికార్డును బద్దలుకొట్టిన 'ధురంధర్'



ధురంధర్-2 చిత్రం వసూళ్లలో దూసుకుపోతోంది. ఈ చిత్రం ఇప్పటి వరకు రూ.1,128 కోట్లు గ్రాస్ వసూళ్లు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. సినిమా విడుదలైన పదిరోజుల్లోనే ఈ స్థాయిలో కలెక్షన్లు వసూలు చేయడం గమనార్హం. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 18,456 షోలు పడ్డాయి. ధురందర్, ధురందర్-2 రెండు సినిమాలు కలిపి దంగల్, బాహుబలి, పుష్ప చిత్రాల జీవితకాల కలెక్షన్లను దాటాయి. ధురంధర్-2 తొమ్మిదో రోజు హిందీలో రూ.41.55 కోట్లు, తెలుగులో రూ.2.85 కోట్ల వసూళ్లు రాబట్టింది. అదే సమయంలో బాహుబలి-2, పుష్ప-2 చిత్రాలతో పోలిస్తే మాత్రం ధురంధర్-2 చాలా వెనుకబడి ఉంది. కానీ చిత్రం విడుదలై పది రోజులు మాత్రమే కావడంతో ఆ చిత్రాలను అధిగమించడానికి అవకాశాలు ఉన్నాయని సినీ పండితులు భావిస్తున్నారు. బాహుబలి-2 రూ.1,810 కోట్లు, పుష్ప-2 రూ.1,800 కోట్ల వసూళ్లు రాబట్టాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ సినిమా దంగల్. ఈ చిత్రం రూ.2,024 కోట్ల వసూళ్ళు సాధించి రికార్డును అలాగే పదిలపరుచుకుంది. మిగిలిన అన్ని సినిమాలు టిక్కెట్ ధరలను పెంచి విడుదల కాగా, ధురంధర్ మాత్రం టిక్కెట్ ధరలు పెంచకుండానే వసూళ్లను సాధిస్తుండటం గమనార్హం.

## పెళ్లి తర్వాత కూడా రష్మిక హవా




నేషనల్ క్రష్ రష్మిక మంధాన ప్రస్తుతం తన కెరీర్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వ్యక్తిగత జీవితంపై ఎన్ని ఊహాగానాలు వచ్చినా, సినిమాల విషయంలో మాత్రం ఆమె ఎక్కడా తగ్గే ప్రసక్తే లేదని తన వరుస ప్రాజెక్టులతో క్లారిటీ ఇస్తుంది. సాధారణంగా హీరోయిన్లు పెళ్లి తర్వాత కెరీర్ వేగం తగ్గించుకుంటారు. కానీ రష్మిక మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు దూసుకెళ్తోంది. ప్రస్తుతం రష్మిక చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తే, రాబోయే రెండేళ్లు బాక్సాఫీస్ వద్ద ఆమె ఆధిపత్యం కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో ఆమె క్రేజ్ గణనీయంగా పెరిగింది. ఇప్పటికే పుష్ప3లో శ్రీవల్లి పాత్రతో మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. సుకుమార్ దర్శకత్వంలో, అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి.అంతేకాదు, అల్లు అర్జున్- అట్లీ కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కూడా రష్మిక పేరు వినిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయితే ఐకాన్ స్టార్‌తో ఆమెకు హ్యాట్రిక్ మూవీ అవుతుంది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో కూడా రష్మిక జోరు తగ్గడం లేదు. యానిమల్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్న ఆమె, దాని సీక్వెల్ యానిమల్ పార్క్‌లో మరోసారి గీతాంజలి పాత్రలో కనిపించనుంది. ఇందులో రణ్‌బీర్ కపూర్‌తో కలిసి ఆమె నటనపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇక 'కాక్టెయిల్ 2' వంటి ప్రాజెక్టులతో హిందీ ప్రేక్షకులను మరోసారి అలరించేందుకు సిద్ధమవుతోంది.గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాకుండా, రష్మిక ఇప్పుడు విభిన్న కథలతో ముందుకు వస్తోంది. 'మైసా', 'రణబాలి' వంటి చిత్రాల్లో కొత్త తరహా పాత్రలతో తన నటనలోని మరో కోణాన్ని చూపించనుంది. ప్రత్యేకంగా 'రణబాలి'లో విజయ్ దేవరకొండతో కలిసి నటించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ జోడీ మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. పెళ్లి తర్వాత కెరీర్ స్లో అవుతుందని అనుకునే ట్రెండ్‌ను రష్మిక పూర్తిగా మార్చేస్తోంది. భారీ సినిమాలు, పాన్ ఇండియా ప్రాజెక్టులు, విభిన్న పాత్రలు కలిసి ఆమెను ఇండియన్ సినిమా టాప్ హీరోయిన్‌గా నిలబెడుతున్నాయి. ఏది ఏమైన , స్టార్‌డమ్ తగ్గకుండా, మరింత ఎత్తుకు తీసుకెళ్లే దిశగా రష్మిక ముందుకు సాగుతోంది. రాబోయే కాలంలో బాక్సాఫీస్‌ను షేక్ చేసే సినిమాలతో ఆమె పేరు మరింత మోగడం ఖాయంగా కనిపిస్తోంది

### వాలీబాల్ నేపథ్యంలో

## వరుణ్ తేజ్ 'బరి'

### క్లాప్ కొట్టిన పవన్ కల్యాణ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త సినిమా శనివారం హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. 'బరి' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ఆయన క్లాప్ కొట్టి సినిమాను లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో ఈ వేడుక జరిగింది. ఈ సినిమాకు వరుణ్ తేజ్ సోదరి నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. తన సొంత నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌పై ఆమె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రాళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదువంశీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలోని వాలీబాల్ క్రీడ ఆధారంగా ఈ సినిమాను హై-వోల్టేజ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ప్రస్తుతం వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' అనే హారర్ కామెడీ సినిమా షూటింగ్‌లో చివరి దశలో ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే 'బరి' చిత్రీకరణలో పాల్గొంటారు. ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో 2027 సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.




## మోనాలిసాపై పరువు నష్టం దావా వేస్తా


### దర్శకుడు సనోజ్ మిశ్రా





కుంభమేళా సమయంలో ఒక్క ఫొటోతో రాత్రికి రాత్రే సెన్సేషన్ అయిన మోనాలిసా స్టోరీ రోజుకో మలుపు తిరుగుతోంది. సంచార తెగకు చెందిన ఒక పేద కుటుంబం నుంచి వచ్చిన ఆమె... ఏకంగా సినీ రంగంలోకే అడుగుపెట్టేసింది. అయితే, ఫర్మాన్ ఖాన్‌ను మోనాలిసా భోంస్లే ప్రేమించి, పోలీసుల సమక్షంలో వివాహం చేసుకోవడంతో కథ కీలక మలుపు తీసుకుంది. ఆమెకు హీరోయిన్‌గా అవకాశం ఇచ్చిన దర్శకుడు సనోజ్ మిశ్రా ఈ పెళ్లిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ వివాహం చట్టబద్ధంగా చెల్లదని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇద్దరి మధ్య చిచ్చు పెట్టాయి. సరోజ్ మిశ్రా వ్యాఖ్యలపై కేరళలో జరిగిన విలేకరుల సమావేశంలో మోనాలిసా ఘాటుగా స్పందించారు. సినిమా షూటింగ్ సమయంలో ఆయన తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని, లైంగికంగా వేధించాడని సంచలన ఆరోపణలు చేశారు. తన తొలి సినిమా అవకాశం కావడంతో కుటుంబ సభ్యుల సూచన మేరకు అప్పట్లో మౌనంగా ఉన్నానని, కానీ ఇప్పుడు నిజం బయటపెడుతున్నానని ఆమె పేర్కొన్నారు. మరోవైపు, మోనాలిసా ఆరోపణలను సనోజ్ మిశ్రా పూర్తిగా కొట్టిపారేశారు. ఆమె కుటుంబ సభ్యులు ఇప్పటికీ తన ఇంట్లోనే ఉంటున్నారని, కేవలం పెళ్లిని వ్యతిరేకించినందుకే తనపై కక్షగట్టి ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. నటన నేర్పించేటప్పుడు లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించినందుకు మోనాలిసాపై త్వరలోనే పరువు నష్టం దావా వేయనున్నట్లు, నిజానిజాలు తేల్చేందుకు కోర్టును ఆశ్రయిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## కొత్త సినిమా కోసం మారుతి కసరత్తు



రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన దర్శకుడు మారుతి సైలెంట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

### వెంకటేశ్, కల్యాణ్‌రామ్‌తో

## అనిల్ రావిపూడి కొత్త సినిమా!

వరుస విజయాలతో దూసుకుపోతున్న స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్టును ప్రకటించారు. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్ రామ్ హీరోలుగా ఒక భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్టు అధికారికంగా వెల్లడించారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది.ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'భగవంత్ కేసరి', 'మన శంకర వర ప్రసాద్ గారు' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత ఈ సంస్థ నిర్మిస్తున్న మరో భారీ చిత్రమిది. సురేశ్ ప్రొడక్షన్స్, అర్చన ఈ సినిమాను సమర్పిస్తుండగా, జీ స్టూడియోస్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఇది ఐదో సినిమా కావడం విశేషం. వీరిద్దరి కలయికలో గతంలో వచ్చిన 'F2', 'F3', 'సంక్రాంతికి వస్తున్నాం', 'MSG' వంటి చిత్రాలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి. అలాగే, 'పటాస్' వంటి సూపర్ హిట్ తర్వాత కల్యాణ్ రామ్‌తో అనిల్ రావిపూడికి ఇది రెండో సినిమా. దీంతో ఈ కొత్త ప్రాజెక్టుపై అంచనాలు భారీగా పెరిగాయి.ఈ సినిమాను పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నట్టు చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే పూజా కార్యక్రమాలతో సినిమాను లాంఛనంగా ప్రారంభించనున్నారు.



PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154